# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 210, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -25 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## గూగుల్ మ్యాప్ నమ్ముకుంటే ఎక్కడికి తీసుకెళ్లిందో చూడండి.. ముగ్గురు స్పాట్ డెడ్!


2

న్యూఢిల్లీ :: ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ఆదివారం (నవంబర్ 24) ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గూగుల్ మ్యాప్ గుడ్డిగా నమ్మిన ముగ్గురు వ్యక్తులు కారు డ్రైవ్ చేసుకుంటూ.. నిర్మాణంలో ఉన్న వంతెనపై నుంచి అమాంతం నదిలో పడిపోయారు. అంత ఎత్తునుంచి కారు ఒక్కసారిగా రామగంగా నదిలో పడిపోవడంతో కారు నుజ్జునుజ్జయ్యింది.

## పాములు బాబోయ్ పాములు.. శబరిమల ఆలయంలో కుప్పలుతెప్పలుగా దర్శనం.. అధికారుల అలర్ట్..!



2

అమరావతి : శబరిమల అయ్యప్ప మండల దీక్ష సీజన్ మొదలై కొన్ని రోజులే అవుతోంది. అయితే, ఇప్పటికే శబరిమల అయ్యప్ప దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈ క్రమంలోనే ఆలయ పరిసరాల్లో భారీ విషసర్పాలు కలకలం రేపుతున్నాయి. శబరిమల ఆలయ పరిసరాల్లో ఈ సీజన్ మొదలైనప్పటికీ నుంచి ఇప్పటి వరకు మిగతా..2లో

## ఒక్కొక్కరిపై అప్పు రెట్టింపు చేసిన జగన్!... 'కాగ్' షాకింగ్ డిటైల్స్!

అమరావతి : "నాకు ఒక్క రూపాయి కూడా అప్పులేదు గురూ.. అన్నీ తీరిపోయాయి" అని ఎవరైనా అంటే.. ఈ విషయం వారికి ఒకసారి చెప్పొచ్చు! ఆంధ్రప్రదేశ్ లో పుట్టిన ప్రతీ వ్యక్తిపైనా లక్ష రూపాయల పైన అప్పు ఉందనే షాకింగ్ గణాంకాలు తెరపైకి వచ్చాయి.



2

## తెలుగు సినీ ప్రేక్షకులకు ఈరోజు చిరస్మరణీయ దినం : నారా భువనేశ్వరి



- నేటితో ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు
- 1948 నవంబరు 24న ఎన్టీఆర్ తొలి చిత్రం మనదేశం విడుదల
- ఆ చిత్రంలో పోలీస్ ఇన్ స్పెక్టర్ పాత్ర పోషించిన ఎన్టీఆర్
- ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు వారికి శుభాకాంక్షలు తెలిపిన భువనేశ్వరి

## విద్యార్థులపై కక్షగట్టిన చంద్రబాబు ...



**ఫీజులు చెల్లించలేక చదువులు మానేస్తున్నారని జగన్ ఆరోపణ**

వైసీపీ పాలనలో తీసుకొచ్చిన విద్యా పథకాలన్నింటినీ రద్దుచేసి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారు

**వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్నవారినీ తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారు**

**మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు చెల్లించాల్సి ఉందని వెల్లడి**

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించక నో వడంతో విద్యార్థులు చదువులు మానేసు కుంటున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత మిగతా..2లో

# అదానీ పెట్టుబడులు.. కూటమికి భారీ దెబ్బ..!

2లో

- జగన్ తీసుకువచ్చిన సౌర విద్యుత్ ఒప్పందాలపై అప్పట్లో చంద్రబాబు బాగానే విమర్శలు గుప్పించారు
- పారదర్శకత కోరుకునే ఏపీ వంటి కూటమి సర్కార్లకు ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది
- అదానీతో పారదర్శకంగా ఒప్పందాలు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వార్తలు వచ్చాయి



అమరావతి : దేశంలో ప్రముఖ వ్యాపారవేత్త, ప్రపంచ కుబేరుల్లో తొలి ఐదు స్థానాల్లో ఉన్న గౌతం అదానీ వ్యవహారం అమెరికాలోనే కాదు.. మిగతా..2లో

## 'మన్ కీ బాత్'లో పిచ్చుకల కనుమరుగుపై ప్రధాని మోదీ ఆవేదన



2

- 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్ ప్రసారం
- పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు కనుమరుగవుతున్నాయన్న ప్రధాని
- జీవ వైవిధ్య నిర్వహణలో పిచ్చుకల కీలకపాత్ర
- అందుకే వాటి జనాభాను తిరిగి పెంచాల్సిన అవసరం ఉందన్న మోదీ

# ఉత్సాహం నింపేలా విజయోత్సవాలు

## - సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

-

**ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్ష**

**రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలనీ, ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలి**

**డిసెంబర్ 1వ తేదీ నుంచి శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలి**

**తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలి**

హైదరాబాద్ : పజాపాలన వచ్చి ఏడాది పూర్తవుతున్నందున డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పం డుగ వాతావరణం వెల్లివిరిసేలా విజ యోత్సవాలు జరుపుకోవాలని ముఖ్య మంత్రి ఏ రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.



## 60 ఏండ్ల తెలంగాణ ఉద్యమంపై చెరిగిపోని సంతకం కేసీఆర్ : కేటీఆర్



2లో

- 60 ఏండ్ల తెలంగాణ ఉద్యమ చరిత్ర పై కేసీఆర్ అనే చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్
- ఉద్యమంలో కానీ, పరిపాలనలో కానీ చెరగని ముద్ర వేసింది
- నవంబర్ 29న 33 జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్షా దివస్ నిర్వహించబోతున్నాం


2

## కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదు: సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.. కొడంగల్‌లో ఫార్మా సిటీ ఏర్పాటు చేయడం లేదని, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాలుష్యరహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్మికులు, యువత, మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం తన ప్రభుత్వం దృష్టి, లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని పెంచడంపై ప్రభుత్వం సానుకూలంగా ఆలోచిస్తుందని హామీ ఇచ్చారు. సొంత నియోజకవర్గ ప్రజలకు మిగతా..2లో

## కాంగ్రెస్ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు..

మహారాష్ట్ర ఫలితాలపై మోడీ సంచలన వ్యాఖ్యలు



2లో

న్యూఢిల్లీ : దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపబోతోంది మహారాష్ట్ర ఫలితం. మరాఠా రాజకీయాన్ని మార్చేసిన బీజేపీ ఇక స్పీడ్ పెంచబోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై గట్టిగా గురిపెట్టబోతోంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులేసేందుకు కమలదళం సిద్ధమవుతోంది. దేశమంతా కాషాయజెండా ఎగరాలన్న బీజేపీ లక్ష్యానికి.. బలం చేకూర్చింది మహారాష్ట్ర ఫలితం. ఢిల్లీ బీజేపీ కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఇందులో ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అమిత్‌షా, నడ్డా, రాజ్‌నాథ్ పాల్గొన్నారు.

# బీజేపీ విషయంలో వైసీపీ వ్యూహం మారుతుందా..?

- ఏపీ పాలిటిక్స్‌లో ఆసక్తికర చర్చ
- సోషల్ మీడియా పేరుతో వేధింపులకు దిగిన అంశాలను పార్లమెంటు వేదిక ఎండగడతామని స్పష్టం
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పుడు జరగబోయే పార్లమెంటు సమావేశంలో తమ వానిని బలంగా వినిపిస్తామని స్పష్టం
- వాటితో పాటుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న వక్ఫ్ బిల్లుకు సంబంధించిన అంశాన్ని సైతం పార్లమెంట్లో ప్రస్తావిసాం



అమరావతి :ఎన్నికల ఫలితాల తరువాత బీజేపీ విషయంలో వైసీపీ వెర్షన్ మారుతుందా..? ఏపీలో అధికారాన్ని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకున్న నేపథ్యంలో వైసీపీ ఇప్పటికైనా మిగతా..2లో

## గూగుల్ మ్యాప్ నమ్ముకుంటే ఎక్కడికి తీసుకెళ్లిందో చూడండి.. ముగ్గురు స్పాట్ డెడ్!

మొదటి పేజి తరువాయి

ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. బాధితులు బదౌన్ జిల్లాలోని బరేలీ నుంచి డేటాగంజ్‌కు ప్రయాణిస్తుండగా ఖల్పూర్-దతాగంజ్ రహదారిపై ఈ రోజు ఉదయం 10 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీనిపై సమాచారం అందుకున్న బరేలీలోని ఫరీద్‌పూర్ పోలీస్ స్టేషన్, బదౌన్‌లోని డేటాగంజ్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జేసీబీ సాయంతో కారును నదిలో నుంచి బయటకు తీశారు. పోలీసులు ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు. అసలేం జరిగిందంటే.. ఈ ప్రమాదం %ఌూ% నావిగేషన్ వల్ల జరిగిందని పోలీసులు చెబుతున్నారు. వంతెన అసంపూర్తిగా ఉన్న విషయం కారులో ప్రయాణిస్తున్న వారికి తెలియదు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించడం.. ఆ వరదల కారణంగా వంతెన ముందు భాగం నదిలో కొట్టుకుపోవడం జరిగింది. అయితే ఈ విషయం తెలియని బాధితులు జీపీఎస్ మ్యాప్ ప్రకారం బ్రిడ్జిపై వేగంగా కారులో వెళు న్నారు. దీంతో వంతెనపై నుంచి కారు కిందకు పడిపోయింది. ప్రస్తుతం ఘటనా స్థలంలో భారీగా పోలీసు బలగాలు మోహరించారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, కారు పూర్తిగా ధ్వంసమైంది. జేసీబీ సాయంతో కారులోంచి మృతదేహాలను బయటకు తీశారు. ప్రమాద వార్త విన్న చుట్టుపక్కల గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున గుమిగూడారు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ద

## పాములు బాబోయ్ పాములు.. శబరిమల ఆలయంలో కుప్పలుతెప్పలుగా దర్శనం.. అధికారుల అలర్ట్..!

మొదటి పేజి తరువాయి

33 పాములను పట్టుకున్నారు. వీటిలో కామన్ క్రెయిట్(అనాలీ), 14 వైల్డ్ స్నేక్స్ ఉన్నాయని అధికారులు వెల్లడించారు. సన్నిధానంలో పాములను రక్షించిన వీడియోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేయడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే అధికారులు భక్తులు, ప్రజలకు పలు సూచనలు చేశారు. పెరియార్ వన్యప్రాణి సంరక్షణ అటవీ ప్రాంతంలో నడుస్తున్న సమయంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. సర్పాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాము కాటు సంఘటనలు చాలా తక్కువే నమోదు అవుతున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఇప్పుడు చాలా తక్కువ సంఖ్యలో శబరిమల క్షేత్రంలో పాములు సంచరిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. గతంలో కింగ్ కోబ్రాలు ఆ ప్రాంతంలో ఉండేవని, కానీ ఇప్పుడు చాలా వరకు విషం లేని సర్పాలు కనిపిస్తున్నట్లు పేర్కొన్నారు. పాము కాటుకు సంబంధించిన వైద్య చికిత్స సన్నిధానం, పంపా వద్ద అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

### ఒక్కొక్కరిపై అప్పు రెట్టింపు చేసిన జగన్!...

## 'కాగ్' షాకింగ్ డిటైల్స్!

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి తలసరి అప్పు వివరాలు వెల్లడించింది. / అవును... రాష్ట్రంలో మొన్నటి టీడీపీ ప్రభుత్వ హయాంలోనూ, నిన్నటి వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ అప్పుల లెక్కల వివరాలను కాగ్ వెల్లడించింది. ఇందులో భాగంగా... రాష్ట్రంలోని ఒక్కో వ్యక్తిపై అప్పు 2018-19లో రూ.50,157గా ఉంటే.. 2019-20లో (బడ్జెట్ లో చూపని రుణాలు కలిపితే) రూ.73,525గా ఉందని తెలిపింది. ఇక 2022-23 విషయానికొస్తే ఆ తలసరి అప్పు లక్ష దాటిపోయిందని తెలిపింది. ఇందులో భాగంగా... అప్పు ఒక్కో తలపైనా రూ.1,03,758గా పేర్కొంది. అంటే అప్పటి ఐదేళ్లలో 50 వేలు ఉంటే.. గత ఐదేళ్లలో 53వేలు అదనంగా తోడయ్యిందని అంటున్నారు! ఇక 2022-23లో తీసుకున్న అప్పుల్లో 68.51% పాత అప్పులు తీర్చడానికే సరిపోయిందని తెలిపింది. ఈ సందర్భంగా... రాబోయే ఏడేళ్లలో రాష్ట్ర రూ.1,39,567.14 కోట్ల రుణాలను తీర్చాలని.. ఆ భారాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం అదనపు రెవెన్యూ వనరులను సమకూర్చుకోవడంతోపాటు.. రుణ వ్యూహాన్ని రూపొందించుకోవాలని.. దీనికి నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు లేకుండా పోతాయని వెల్లడించింది.

## తెలుగు సినీ ప్రేక్షకులకు ఈరోజు చిరస్మరణీయ దినం: నారా భువనేశ్వరి

అమరావతి : విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు ఖ్యాతిని నలు దిశలకు చాటిన మహానటుడు నందమూరి తారక రామారావు నట ప్రస్థానానికి నేటితో 75 ఏళ్లు నిండాయి. ఈ నేపథ్యంలో, ఎన్టీఆర్ కుమార్తె, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి స్పందించారు. ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు సినీ ప్రేక్షకులకు నేడు చిరస్మరణీయ దినం అని పేర్కొన్నారు. 75 ఏళ్ల కిందట సరిగ్గా ఇదే రోజు... 1949 నవంబరు 24న నాన్న గారు మొట్టమొదటిసారిగా వెండితెరపై కనిపించిన 'మనదేశం' సినిమా విడుదలైందని నారా భువనేశ్వరి వెల్లడించారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌమునికి ఇది సినీ వజ్రోత్సవం అని అభివర్ణించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ట్వీట్ చేశారు. మనదేశం చిత్రంలో ఎన్టీఆర్ పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ పాత్ర పోషించారని తెలిపారు. ఇది ఎన్టీఆర్ సినీ ప్రస్థానానికి నాంది మాత్రమే కాదని, మరో మాటలో చెప్పాలంటే తెలుగు సినీ చరిత్రలో ఒక స్వర్ణ శకం మొదలైందని భువనేశ్వరి వివరించారు. "ఎన్టీఆర్ సినీ ప్రయాణం, ఆయన నటనా విశ్వరూపం తలచుకుంటుంటే ఒక కూతురిగానే కాకుండా, ఒక తెలుగు వ్యక్తిగా నేను ఎంతో గర్విస్తాను. ముఖ్యంగా, నాన్న గారు పోషించిన పౌరాణిక చిత్రాల పాత్రలను తలచుకుంటే... తమ రూపాలను ప్రజలకు చూపించమని ఆ దేవుళ్లే ఆయనను ఆశీర్వదించి భూమ్మీదకు పంపారేమో అనిపించి ఒళ్లు పులకరిస్తోంది. తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను కారణజన్ముడు అన్నది కూడా అందుకేనేమో!" అని వివరించారు. అంతేకాదు, మనదేశం చిత్రంలో ఎన్టీఆర్ పోలీస్ యూనిఫాంలో ఉన్న ఫొటోను కూడా నారా భువనేశ్వరి పంచుకున్నారు.ద

## 'మన్ కీ బాత్'లో పిచ్చుకల కనుమరుగుపై ప్రధాని మోదీ ఆవేదన

న్యూఢిల్లీ : 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా జీవ వైవిధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషించే పిచ్చుకల కనుమరుగుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు తగ్గిపోయినట్లు పేర్కొన్నారు. పట్టణీకరణ పెరిగిన కొద్దీ పిచ్చుకలు కనుమరుగవుతూ వచ్చాయని, ఇప్పుడు పట్టణాల్లో ఎక్కడా పిచ్చుకలు కనిపించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి వాటి జనాభాను పెంచాల్సిన అవసరం చాలా ఉందని మోదీ గుర్తు చేశారు. చెన్నైలోని కుడుగల్ ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపు కోసం చేస్తున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. ఈ ట్రస్ట్ వారు పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో పాఠశాల పిల్లలను కూడా భాగస్వాములను చేయడం ప్రశంసనీయం అన్నారు. రోజువారీ జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి కుడుగల్ ట్రస్ట్ వారు పిల్లలకు వివరిస్తున్నారని గుర్తు చేశారు. ఇక ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం లేదన్నారు. కేవలం వీడియోల్లో, ఫొటోల్లో మాత్రమే వాటిని చూపించాల్సి వస్తోందని మోదీ తెలిపారు. అలాంటి పిల్లలు పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసే రోజు మళ్లీ రావాలని ఈ సందర్భంగా ప్రధాని ఆకాంక్షించారు.

## 60 ఏండ్ల తెలంగాణ ఉద్యమంపై చెరిగిపోని సంతకం కేసీఆర్ : కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి.. 60 ఏండ్ల తెలంగాణ ఉద్యమ చరిత్ర పై కేసీఆర్ అనే చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష మహోజ్వల ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని మనందరికి తెలుసు. నవంబర్ 29, 2009 స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం. 3 కోట్ల తెంగాణ ప్రజలు ముక్త కంఠంతో మా తెలంగాణ మాకు కావాలని నినదించారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని తెగువను ప్రదర్శించిన నాయకుడికి అండగా నిలబడి దేశ రాజకీయ వ్యవస్థను కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా కదిలించిన ఒక సందర్భం దీక్షా దివస్. అందర్నీ మెప్పించి ఒప్పించి, దేశ రాజకీయ వ్యవస్థను, రాష్ట్రంలో ఉండే రాజకీయ వ్యవస్థను కులమతాలకు అతీతంగా కలిపింది దీక్షా దివస్ అని కేటీఆర్ గుర్తు చేశారు. నవంబర్ 29న 33 జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్షా దివస్ నిర్వహించబోతున్నాం. కేసీఆర్ నాయకత్వం.. ఉద్యమంలో కానీ, పరిపాలనలో కానీ చెరగని ముద్ర వేసింది. రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా కదం తొక్కుతాం. 29న దీక్షా దివస్‌తో పార్టీ శ్రేణులు కదం తొక్కాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇంచార్జిలుగా నియమించాం. ఈ నెల 26న ప్రతి జిల్లాలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారు. 29న దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించబోతున్నాం. డిసెంబర్ 9న మేడ్చల్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగిస్తాం. తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతూ ఉత్సవాలు నిర్వహిస్తాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.

# అదానీ పెట్టుబడులు.. కూటమికి భారీ దెబ్బ..!

మొదటి పేజి తరువాయి



ప్రపంచ వ్యాప్తంగా రచ్చ రేపుతోంది. ఆయన పలువురు అధికారులు, రాజకీయ నేతలకు లంచాలు ఇవ్వచూపారనే విషయం వెలుగులోకి వచ్చాక.. పారదర్శకత కోరుకునే ఏపీ వంటి కూటమి సర్కార్లకు ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆది నుంచి కూడా అదానీ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా జగన్ తీసుకువచ్చిన సౌర విద్యుత్ ఒప్పందాలపై అప్పట్లో చంద్రబాబు బాగానే విమర్శలు గుప్పించారు. అయితే.. సర్కారు మారి, కూటమి వచ్చిన తర్వాత.. అదే అదానీ వ్యవహారంలో సునిశితంగా వ్యవహరిస్తూ వచ్చారు. అమరావతి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అదానీ పెట్టుబడులు పెట్టేందుకు మరోసారి ముందుకు వచ్చారు. దీనికి సంబంధించి ఆయన ప్రతినిధులు కూడా చంద్రబాబును కలిశారు. దాదాపు 70 వేల కోట్ల వరకు పెట్టుబడులు కొత్తా పెట్టేందుకు ప్రతిపాదించారు. ఈ పెట్టుబడుల వ్యవహారంపై చంద్రబాబు కూటమి సర్కారు సమాలోచనలు ప్రారంభించింది. అన్నీ కలిసి వస్తే.. వచ్చే నెల డిసెంబరులో అదానీకి తిరిగి.. గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కూడా నిర్ణయించారు. నిజానికి జగన్ చేసుకున్న ఒప్పందాలపై విమర్శలు చేసిన చంద్రబాబు.. అదే అదానీ కంపెనీతో ఒప్పందాలకు సిద్ధం కావడం అందరినీ ఆశ్చర్య పరిచినా.. అప్పట్లో చేసిన రాజకీయాలు ఇప్పుడు చేసేది లేదని.. అందుకే అదానీతో పారదర్శకంగా ఒప్పందాలు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వార్తలు వచ్చాయి. అదానీపై విమర్శలు, లంచాల ఆరోపణలు రావడంతో చంద్రబాబు సర్కారు ఇప్పుడు డోలాయమానంలో పడిపోయింది. అయితే. ఒప్పందాలు చేసుకోలేదు కాబట్టి చంద్రబాబు ఈ విషయంలో . ఈ తృటిలో బయట పడ్డారనే చెప్పాలి. ఎందుకంటే.. కొన్ని ప్రాజెక్టుల విషయంలో నెల రోజుల కిందట అదానీ గ్రూపు సంస్థలతో కూటమి ప్రభుత్వం చర్చించింది. అవి అప్పట్లోనే పట్టాలు ఎక్కి ఉంటే.. ఇప్పుడు చంద్రబాబు కూడా విమర్శలు ఎదుర్కొనాల్సి వచ్చేది. అయితే.. ఈ ప్రభావం ఏపీపై ఎక్కువగానే పడనుంది. అదానీని కాదంటే.. 70 వేల నుంచి భవిష్యత్తులో లక్ష కోట్ల వరకు కోల్పోవడం ఖాయం. అయినా.. ఇప్పుడున్న పరిస్థితిలో తప్పేలా లేదు.

## విద్యార్థులపై కక్షగట్టిన చంద్రబాబు ...

మొదటి పేజి తరువాయి

విద్యార్థులపై కక్షగట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆదివారం ట్విటర్‌లో ఆరోపించారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందని, ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో తీసుకొచ్చిన విద్యా పథకాలన్నింటినీ రద్దుచేసి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారని ఆరోపించారు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్నవారినీ తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారని విమర్శించారు. తమ పాలనలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో జమచేసే వాళ్లమని, గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా జనవరి-మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశారని ఆరోపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. ప్రభుత్వం తీరుచూస్తే మాటలేమో కోటలు దాటుతున్నాయి, కాళ్లేమో గడపకూడా దాటడం లేదని వ్యాఖ్యనించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం వచ్చాక ఇసుక స్కాం, లిక్కర్ స్కాం, పేకాట క్లబ్బులు, మాఫియా సామ్రాజ్యాలు, ప్రైవేటీకరణ ముసుగులో స్కాములకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు విడుదలచేయాలని డిమాండ్ చేశారు. పిల్లల చదువులను దెబ్బతీసే చంద్రబాబు నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ తెలిపారు.

## ఉత్సాహం నింపేలా విజయోత్సవాలు

మొదటి పేజి తరువాయి

అన్ని శాఖలు ఈ ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రజాపాలన-విజయోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసే రైతు సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెండు రోజుల ముందు నుంచే రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలనీ, ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాతో పాటు పంటల బీమా, సన్న వడ్లకు బోనస్ వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లి జిల్లాల్లో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరపాలనీ, అదే వేదికపై గ్రూప్-4తో పాటు వివిధ రిక్రూట్‌మెంట్ల ద్వారా ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలన్నీ ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. శాఖల వారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతో పాటు భవిష్యత్ ప్రణాళికను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని చెప్పారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు సెక్రెటేరియట్ పరిసరాలు, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. డిసెంబర్ 9వ తేదీ సెక్రెటేరియట్ ముఖద్వారం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణ ఉంటుందనీ, ఆరోజు తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని సూచించారు. నియోజకవర్గానికి వెయ్యి మంది మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించి, లక్ష మంది తెలంగాణ తల్లుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలనీ, దానికి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.ద

## కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదు: సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

మొదటి పేజి తరువాయి



తాను ఎలాంటి ఇబ్బంది కలగనివ్వనని.. కొడంగల్ అభివృద్ధి తన బాధ్యత అంటూ సీఎం రేవంత్ స్పష్టం చేశారు. పరిశ్రమల వల్ల కాలుష్యం లేకుండా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు ఉంటాయని ఆయన తెలిపారు.

వామపక్ష నాయకులతో సమావేశం

కాగా.. లగచర్ల ఘటనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం నేతృత్వంలోని వామపక్ష నేతల ప్రతినిధి బృందం శనివారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది. లగచర్ల ఘటనపై వినతిపత్రం అందజేసి, అమాయక రైతులపై ఉన్న కేసులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 21వ తేదీన లగచర్లలో పర్యటించామని.. అక్కడి పరిస్థితిని తెలుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కుట్ర చేసేవారిని వదిలిపెట్టమన్నారు. రైతుల సమస్యల్ని తీర్చడంపై దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గ ప్రజలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే ముఖ్య లక్ష్యమని అభివృద్ధి కోసం ఎప్పుడూ ఆ కృషి చేస్తానని చెప్పారు. ఈ ప్రకటనతో కొడంగల్‌లో పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధి పనులపై స్పష్టత వచ్చింది. అధికారిక ప్రకటనలతో భవిష్యత్తు దిశగా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు..

మొదటి పేజి తరువాయి




ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ నేతలారా చెవులు రిక్కించి వినండి అంటూ మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో ఏశక్తీ ఆర్టికల్ 370ని మళ్లీ తీసుకురాలేదని, దేశంలో ఒకే రాజ్యాంగం ఉందని, అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఒక్కటే అని అన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అవమానించాలని చూసిందని, రెండు రాజ్యాంగాలు ఉండాలన్న కాంగ్రెస్ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారని వ్యాఖ్యానించారు.

పొరుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ హామీలు అమలుచేయలేదని, అందుకే జనం కాంగ్రెస్‌కు ఓటు వేయలేదని ఆరోపించారు.

మహారాష్ట్రలో విభజనవాదులు ఘోర పరాజయం పాలయ్యారని, కుటుంబ రాజకీయాలు ఓడిపోయాయని విమర్శించారు. అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయి.. వికసిత్ భారత్ సంకల్పాన్ని బలోపేతం చేయాలని అన్నారు. యూపీ, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లో బీజేపీకి బలం చేకూరిందని, షిండే, ఫడ్నవీస్, అజిత్‌పవార్‌కు మోడీ అభినందనలు తెలియజేశారు. 50 ఏళ్ల తర్వాత ఇది అతి పెద్ద విజయం అంటూ మోడీ వ్యాఖ్యానించారు. సీఎంలను తీసుకొచ్చి ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదని, కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పరాన్నజీవిగా మారిందని, ఏపీ, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, హర్యానాతో పాటు.. మహారాష్ట్రలో కాంగ్రెస్ ఖాతా ఖాళీ అయ్యిందని వ్యాఖ్యానించారు.

## బీజేపీ విషయంలో వైసీపీ వ్యూహం మారుతుందా..?

మొదటి పేజి తరువాయి



తన పొలిటికల్ స్టాండ్ మార్చుకుంటుందా..? అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ బీజేపీకి వెన్ను దన్నుగా నిలిచింది.. పొత్తు లేకున్నా పొత్తులో ఉన్నట్లే అన్ని బిల్లులకు వెనుక ముందు ఆలోచించకుండా మద్దతు ఇచ్చింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజకీయాలతో సంబంధం లేదని పరిపాలన పరమైన అంశాల్లో మద్దతు ఇస్తామని జగన్ పదేపదే చెప్తూ వచ్చారు. విశాఖపట్నం వేదికగా జరిగిన బహిరంగ సభలో సైతం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇదే అంశాన్ని స్పష్టంగా ప్రకటించారు. అయితే ఎన్నికలకు సమయం దగ్గర పడే కొద్దీ ఏపిలో పరిణామాలు మారిపోవడం.. పొత్తులపై దాదాపు స్పష్టత రావడంతో చివరిగా పొత్తులో మూడు పార్టీలు (టీడీపీ, జనసేన, బీజేపీ) కలిసి కూటమిగా అడుగులు వేశాయి. దీంతో ఏపీలో అనూహ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా వైసీపీ కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం కావలసి వచ్చింది. అయితే, శాసనసభలో దాదాపు పట్టు కోల్పోయిన వైసీపీకి అటు పెద్దల సభల్లో మాత్రం ఎక్కడా తన ప్రాభావం తగ్గలేదు. ముఖ్యంగా అటు మండలి ఇటు రాజ్య సభలో తన పట్టును కొనసాగిస్తూ వచ్చింది. అయితే, మండలిలో కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ పెద్దల సభలో పోరాటం చేస్తున్న వైసీపీ ఇప్పుడు రాజ్యసభలో ఎలా వ్యవహరిస్తుంది.. అన్నది రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పుడు జరగబోయే పార్లమెంటు సమావేశంలో తమ వానిని బలంగా వినిపిస్తామని స్పష్టం చేస్తోంది.. ప్రధానంగా ఏపీలో నెలకొన్న తాజా పరిణామాలు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంటు వేదికగా ప్రస్తావిస్తామని వైసీపీ స్పష్టం చేసింది. ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డితో భేటీ అయిన ఎంపీలకు.. ఇదే దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులను పార్లమెంట్లో ప్రస్తావించడంతో పాటుగా రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం, ప్రత్యేక హోదా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ, సోషల్ మీడియా పేరుతో వేధింపులకు దిగిన అంశాలను పార్లమెంటు వేదిక ఎండగడతామని స్పష్టం చేసింది.. ఇక వాటితో పాటుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న వక్ఫ్ బిల్లుకు సంబంధించిన అంశాన్ని సైతం పార్లమెంట్లో ప్రస్తావిస్తామని.. ఆమోదం తెలిపే ప్రసక్తి లేదని వైసిపి స్పష్టం చేస్తోంది.. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలకు సంబంధించిన అంశాలను పార్లమెంట్లో ప్రస్తావించడంతోపాటుగా ఏపీకి సంబంధించిన ప్రయోజనాలే లక్ష్యంగా అడుగులు వేస్తామని ప్రకటించింది. తాజా పరిణామాల నేపథ్యంలో వైసీపీ స్పష్టంగా ఈ అంశాలపైన తమ వాణిని వినిపిస్తామని చెప్తున్నా.. ఏపీలో టీడీపీ తమ ప్రత్యర్థిని భావిస్తున్న వైసీపీ.. బిజెపితో సఖ్యత విషయంలో ఎన్నికల ఫలితాల తర్వాత ఎదురవుతున్న పరిణామాలు ఇబ్బందికరంగానే మారాయి. తాజాగా పార్లమెంటులో ఆయా బిల్లులకు వ్యతిరేకంగా వైసీపీ తమ వాణిని వినిపించినా లేదా ప్రత్యేక హోదా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, వక్ఫ్ బిల్లు, సోషల్ మీడియా కేసులు లాంటి అంశాలను ప్రస్తావించినా.. కూడా బిజెపికి వ్యతిరేకంగా గొంతు ఎత్తినట్లే అవుతుంది. కాబట్టి బయట ప్రకటన చేసినట్లు పార్లమెంటు వేదికగా వైసీపీ ఎంపీలు తమ నిరసన గళాన్ని వినిపిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

# మహాలక్ష్మి బస్సు ఒకే కానీ గృహలక్ష్మీఅత్తకోడలుసంగతి ఏమిటీ ..?

## డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం నవంబర్ 24. జనం రిపోర్టర్: నవంబర్ 24 ఆదివారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షులు సునార్కని లక్ష్మయ్య ఆధ్వర్యంలోబుట్టాయిగూడెం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నా మహాలక్ష్మి బస్సు ఫ్రీ ఒకే కానీ గృహలక్ష్మి ల అత్తకు 4000వేలు కోడలు 2500వేల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి నీ ప్రజలు నిలతీయ్యాలని అన్నారు అదేవిదంగా పంచాయతీ ఎన్నికల్లో బుట్టయిగూడెం సర్పంచ్ తో పాటు కన్నాయిగూడెం మండలం లో అత్యధిక సర్పంచ్ లు గెలిచే విదంగా చూడాలని చూచించారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అసెంబ్లీ ఎన్నికలలో అరుగ్యారంటిలు అమలు చేసే అంత వరకు ప్రజల పక్షాన బీజేపీ పార్టీ పోరాడాలని అన్నారు అదేవిదంగా అత్తకు 4000వేలు కోడలు కు 2500 వందలు ఎప్పుడు ఇస్తారో మహిళ శిశు సంక్షమాశాఖ మంత్రి గా అత్తగా కోడలుకు 2500 వందలు ఎప్పటి నుండి ఇస్తారో నాటి ములుగు ఎమ్మెల్యే నేటి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి చెప్పాలని అన్నారు అదేవిదంగా కన్నాయిగూడెం మండల ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ తెరాస పార్టీ అభ్యర్థులకు తగిన బుద్ది చెప్పి బీజేపీ బాల పరచిన అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చూస్తామని అన్నారు ఈ సమావేశం లో మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క మహిళ మోర్చా అధ్యక్షురాలు పానుగంటి సంగీత బీజేవైఎం అధ్యక్షులు జనగాం ఆనంద్ కుమ్మరి అంజయ్య కావేరి లక్ష్మయ్య నాయకులు కార్యకర్తల తో పాటు వృద్దులు పాల్గొన్నారు

# ఘనంగా వేంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన మహొత్సవం



రాజవొమ్మంగి, నవంబర్ 24 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో నైన్టీనైన్ బిల్డింగ్స్ రోడ్డు సమీపంలో కొలువై వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసాన్ని పురస్కరించుకుని స్వామి వారికి శనివారం ఉదయం 7.30 గంటలు నుండి ప్రత్యేక పూజలు,అభిషేకాలు లక్ష బిల్వార్చన పూజ(లక్షపత్రి పూజ) ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులతో ఘనంగా నిర్వహించారు తొలుత గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకములు నిర్వహించారు అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన పూజ (లక్షపత్రి) నిర్వహించారు అనంతరం ఉదయం 11 గం.ల నుంచి అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వివాహాలు,శుభకార్యాలు చేసుకొనేవారు ఆలయ ధర్మకర్తలను సంప్రదించగలరని తెలుపుతూ మరిన్ని వివరాలకు 9441385848 నెంబర్ ను సంప్రదించగలరని తెలియజేశారు

# నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన



రాజవొమ్మంగి, నవంబర్ 24 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొ మ్మంగి మండల కేంద్రం లోని స్థానిక శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం కార్తీక మాసం విశిష్టతలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు,తాపీ మేస్త్రీ సంఘం,స్థానిక ప్రజలు సహాయ సహకారాలతో ఆలయం ఆవరణలో భారీ అన్నసమారాధన కార్య క్రమాన్ని నిర్వహించారు ఈకార్య క్రమంలో ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కార్తీక మాసంలో నూకాంబికా ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈ అన్నసమారాధన కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి అనేక మంది భక్తులు వచ్చి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి,ప్రజాప్రతినిధులు,తాపీ మేస్త్రీ సంఘం సభ్యులు,భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం





నవంబర్ 24. జనం రిపోర్టర్: నార్పల, మంచి మనసు చాటుకున్న ఆకుల విజయబాబు, దండు శ్రీనివాసులు మృతుల కుటుంబాలకు 80వేలు అందజేసిన ,ఆకుల బాబు,, దండు శ్రీనివాసులు,, రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరమని టిడిపి నేతలు ,ఆకుల బాబు ,, దండు శ్రీనివాసులు,పేర్కొన్నారు. పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామంలోని మృతుల అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో కూలీలు మృతి చెందడం బాధ,కరంగా వుని తెలియజేశారు.మృతుల కుటుంబాలకు 40వేలు,ఆకుల బాబు, దండు శ్రీనివాసులు, 40వేలు మొత్తం 80వేలు మృతుల కుటుంబాలకు అందించడం జరిగింది.మృతి చెందిన ఒక్కో కుటుంబానికి 10,వేలు అందించినట్లు తెలియజేశారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# పలు శుభకార్యంలో హాజరైన వైకాపా ఇంచార్జీ జిల్లా ప్రధాన కార్యదర్శి



గుడిబండ నవంబర్ 24 జనంరిపోర్టర్ : మండలం కేంద్రంలో వైయస్సార్ సిపి లీడర్ శ్రీనివాస్ సప్లయర్స్ నూతనంగా ప్రారంభించారు అనంతరం గుడిబండ మండల కేంద్రంలో ఉన్న కుమ్మరి రంగప్ప కుమార్తె సుమ మధుగిరిలో కళ్యాణ మండపంలో వివాహ వేడుకల్లో ఘనంగా జరిగాయి.అలాగే వైయస్ఆర్ సీపీ ఇటికేపల్లి రంగనాథ్ కుటుంబ సభ్యుల,సీ.సీ.గిరి మాజీ డీలర్ల కరేగౌడ్ సోదరుడి కుమారుడు నామకరణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాజరైన,మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ,ఈరలక్కప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి శివకుమార్, మండలపల్లి సర్పంచ్ అశ్వత్,మాజీ డీలర్లు నాగరాజు,కరేగౌడ్, తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన -ఆలూరు సాంబశివారెడ్డి





నార్పల,నవంబర్ 24. జనం రిపోర్టర్: : ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఉచిత వైద్యం అందించాలి అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం తలగాసిపల్లి క్రాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది కూలీలు మృతి చెందడం పట్ల తీవ్ర అనంతపురం వైసీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన 8 మంది మృతదేహాలను ఆలూరు సాంబ శివారెడ్డి, శింగనమల సమన్వయకర్త వీరాంజనేయులు, ఎంపిపి రాఘవరెడ్డి, జెడ్పీటీసీ గోపాల్ రెడ్డి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. తక్షణ సహాయం కొరకు ఒక్కో మృతుడి కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాద ఘటన చాలా బాధాకరమని, గాయపడిన వారికి మెరుగైన ఉచితంగానే వైద్యం అందించాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం మరింత ఆదుకోవాలని కోరారు.

# ఎంబిబిఎస్ సీటు సాదించిన మేకల ప్రీతి ని అభినందించి సన్మానం చేసిన మేకల వారి వంశస్థులు



హసన్ పర్తి మండలం నవంబర్ 24 జనం రిపోర్టర్ : హసన్‌పర్తి 66వ డివిజన్ అంబేద్కర్ కాలనీ వాస్తవ్యులు మేకల సునీత-సుధాకర్ దంపతుల కుమార్తె ప్రీతి ఎంబిబిఎస్ సీటు సాదించినందున మేకల వారి వంశస్థుల అధ్యక్షులు యుగేందర్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ ప్రీతి స్వగృహానికి వెళ్లి కమిటీ బృందం శాలువాతో సన్మానంచేసి అభినందించారు.సునీత-సుధాకర్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి డాక్టర్ వృత్తిలో ప్రీతి మంచి సేవలందించి యువతకి అధర్శవంతంగా ఉండాలని అధ్యక్షులు యుగేందర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి హరిశంకర్, సహాయ ప్రదాన కార్యదర్శి రాజేందర్,కార్యవర్గ సభ్యులు సిద్దార్థ,అశోక్,చెన్నయ్య,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీని నటుడు అలీ నిర్మాణాలకు నోటీసులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ నవంబర్ 24 (జనం రిపోర్టర్)నవాబుపేట మండలం పరిధిలోని ఎకమామిడి పంచాయతీ రెవెన్యూ ఆధీనంలో : సినీ నటుడు మమ్మద్ అలీ 10 ఎకరాల భూమిని గత ఆరు సంవత్సరాల కొన్నాడు సర్వే నెంబర్ 345, ఆ పొలంలో పర్మిషన్ లేకుండా అక్రమంగాఫామ్ హౌస్ నిర్మిస్తున్నారు. పంచాయతీలో పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నారు. ఫామ్ హౌస్ లు నిర్మిస్తున్న విషయాన్ని తెలుసుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభ రాణి ఫామ్ హౌస్ కు వెళ్లి అక్కడ ఉన్న పనిచేసే వారిని అడిగి సమాచారం పూర్తిగా తెలుసుకున్నారు. వెంటనేవరసటి రోజు నోటీసులుఇచ్చారు. మండల పరిధిలోని ఎక్మామిడి గ్రామం పంచాయతీ రెవెన్యూలో మహమ్మద్ అలి 10 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశారు. ఆ పొలంలో పర్మిషన్ లేకుండా ఫామ్ హౌస్ఉన్నది.దానిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఏక్ మామిడి గ్రామం పంచాయతీ కార్యదర్శి శోభ రాణి నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసుల్లో పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే నిర్మాణాలు చేపడుతున్నారనిఅన్నారు.అక్రమ నిర్మాణాలకు ఈ నెల 5.న నోటీసు ఇవ్వగా మరియు అలాగే ఈనెల 22న మరొక నోటీసు పంచాయతీ కార్యదర్శి అందజేశారు. ఆ ఫామ్ హౌస్ లో పనిచేసేవారికి నోటీసులు అందించామని పంచాయతీ సెక్రెటరీ శోభ రాణిఅన్నారు. రెండు నోటీసులు అందించిన సినీ నటి మహమ్మద్ అలీ నుండి ఎలాంటి స్పందన లేదని పంచాయతీ సెక్రెటరీ పేర్కొన్నారు. మండలంలోని ఇలాంటి ఫామ్ హౌస్ లు, మరియుఅక్రమంగా నిర్మిస్తే పై అధికారులకు సమాచారం ఇచ్చి ఇలాంటి గ్రామ పంచాయితీలో పర్మిషన్ తీసుకొని ఎడల అక్రమంగా నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చి వేయడం జరుగుతుందని ఎకమామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి పేర్కొన్నారు.

# 100 శాతం స్ట్రాయిక్ రేటు ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్

## జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ



వెలేరుపాడునవంబర్ 24 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలం జనసేన మండల అధ్యక్షులు గణేష్ ఆదినారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ 100 శాతం స్ట్రైక్ రేటు తో గెలుపొందింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గేమ్ చెంజర్ అయ్యినారు.అదేజోరును మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పిఎం నరేంద్ర మోడీ మేరకు మహాయుతి కూటమికి మద్దతుగా ప్రచారం చేసిన అన్ని స్థానాల్లో మహాయుతి కూటమి అభ్యర్థులు విజయం సాధించారు అని వేలేరుపాడు జనసేన మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ అన్నారు. డేగ్లూర్, భోకర్, లాతూర్, షోలాపూర్ నగరంలోని మూడు స్థానాలు, బల్లార్ పూర్, చంద్రాపూర్, పుణె కంటోన్మెంట్, హడ్సర్ పూర్, కస్బాపేట్ నియోజకవర్గాలలోని మహాయుతి అభ్యర్థులను గెలిపించాలని పవన్ కల్యాణ్ గారు సభల్లో పాల్గొని రోడ్ షోలు నిర్వహించారు. పవన్ కల్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాలు అన్నిటా విజయం దక్కడంతో మరోసారి 100 శాతం రిజల్ట్ మార్క్ అందుకున్నారు. లాతూర్ సిటీ, దేగ్లూర్ అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ తొలిసారి విజయం అందుకోవడం పవన్ కళ్యాణ్ వలనే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన మండల ఉప అధ్యక్షులు మెచినేని సంజయ్,ప్రధాన కార్యదర్శులు కొవ్వాల క్రాంతి కుమార్,పోట్ల మోహన్, కుడియం భాను,నాగులపల్లి వెంకన్న, సవలం వంశి, బోద్దుల శివరామ్,బాబు,రాయల రవి తదితరులు పాల్గొన్నారు.




# రామగుండం ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దడమే నా లక్ష్యం...

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్....



రామగుండం:జనం రిపోర్టర్ : రామగుండం:నవంబర్ 24. రామగుండం ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృషి చేస్తున్నారు.దానిలో భాగంగా ఈ ప్రాంతానికి నర్సింగ్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ కళాశాలలను జీఓ నెం.183, ఇంటిగ్రేటెడ్ స్కూల్ జీఓ నెం.ఆర్‌టీ 223, జీఓ ఆర్‌టీ నెం.190 ఎస్‌ఈ(ట్రెజరీ) డిపార్ట్‌మెంట్ తేది10-అక్టోబర్ -2024న మంజూరు కావడం జరిగింది. దానిలో భాగంగా నర్సింగ్ కళాశాలకు రూ.26కోట్లు మంజూరు చేసి, 60సీట్లతో అనుమతి లభించింది. దీనిని పురస్కరించుకుని స్థానిక పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం 300మంది కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ లు, వైద్య శాఖ మాత్యులు దామోదర రాజనరసింహ ల చిత్రపటాలకు పాలాభిషేకం, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, నగర మేయర్ బంగి అనీల్ కుమార్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టీపీసీసీ సెక్రటరీ కాల్వ లింగస్వామి లు హాజరై మాట్లాడుతూ.. రామగుండం ప్రాంతం అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా శ్రేయస్సునే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న మా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పై బురద జల్లే ప్రయత్నం, మతి భ్రమించి మాట్లాడుతున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కేజీ టు, పీజీ విద్య అని ప్రజలను మోసం చేయడం జరిగింది. అసత్య ప్రకటనలు చేసి కాలయాపన చేశారు. మా ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి, తద్వారా ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా రామగుండం ప్రాంతానికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తున్నారు. దానిలో భాగమే 800 మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు రూ.8500కోట్లు కేటాయించారు. దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది, 3%ఇ%800 పవర్ ప్రాజెక్టుకు 2400మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు మంజూరు చేయించడం జరిగింది. ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి, ఐటీశాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ లకు , రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మి గుండేపాటెమ్మకు ప్రత్యేక పూజలు



రేపల్లె నవంబర్ 24 జనం రిపోర్టర్ : పవిత్ర కార్తీక మాసంలో వ్రతాలు అభిషేకాలు నిర్వహిస్తే దేవతల అనుగ్రహం పొందవచ్చునని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగానే శివప్రసాద్ అన్నారు ఆదివారం రేపల్లె రూరల్ మండలం పేటేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహాలక్ష్మీ గుండెపాటెమ్మ అమ్మవారి దేవస్థానం నందు కార్తీకమాసం సందర్భముగా శ్రీ రమా సహిత సత్యన్నారాయణ స్వామి వారి వ్రతం మరియు అన్నసంతర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది అన్న సంతర్పణ కార్యక్రమానికి గ్రామ మరియు రేపల్లె పట్టణం నుండి అనేకమంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనసంతర్పణ కార్యక్రమంలో పాల్గొనారు ఈ కార్యక్రమాలలో పాల్గొని అన్నదానం కొరకు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ విరాళం అందచేసినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నీరజ్ డిమాండ్



అమరచింత నర్వ వనపర్తి నవంబర్ 24 జనం రిపోర్టర్ : రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నీరజ్ అడ్వకేట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డ వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్టీ జాబితాలో చేరుస్తామని గత ప్రభుత్వం వాల్మీకులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ జాబితాలో వాల్మీకులను చేర్చి న్యాయం చేయాలని కోరారు. నీరజ్ అధ్వర్యంలో ఆదివారం నర్వ మండల కేంద్రంలో లో నూతన వాల్మీకి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కావలి అయ్యన్న ఉపాధ్యక్షులుగా నరసింహ గౌరవ అధ్యక్షులుగా లక్ష్మన్న గౌరవ సలహాదారులుగా డీలర్ హనుమంతు ప్రధాన కార్యదర్శిగా రాములు సహాయ కార్యదర్శిగా చెవుల కృష్ణయ్య తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని గ్రామాలకు వాల్మీకి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు., వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చుటకు వాల్మీకులందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో అన్ని గ్రామ కమిటీలు పూర్తిచేసి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో వాల్మీకులందరూ పోటీ చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జిల్లా కమిటీలు ఏ పిలుపు ఇచ్చినా, వాల్మీకి కమిటీ పని చేయడానికి అందరు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న మండల కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతల మండల అధ్యక్షుడు అడ్వకేట్ నీరజ్ ను సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుధీర్, ఉమాపతి, గద్దం నరసింహ, మండల వాల్మీకి పెద్దలు, నాయకులు , వివిధ గ్రామాల అధ్యక్షులు , వాల్మీకి సభ్యులు పాల్గొన్నారు .

# సంస్మరణ సభలో పాల్గొన్న అంబటి



పొన్నూరు నవంబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ జాలాది యానాదిరావు సంస్మరణ సభ ఆదివారం జరిగింది. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కి గ్రామంలో వెన్నెముక సర్పంచి జాలాది యానాదిరావు అని కొనియాడారు. గ్రామానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. జీవితంలో అంచరంచెలుగా ఎదగాల్సిన యానాది రావు అకాల మరణం పార్టీకి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆత్మ శాంతించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ కుటుంబానికి తన సానుభూతి తెలిపారు. జాలాది విడిచి వెళ్లిన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## కాపు కార్తీక మాస వనభోజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జనం రిపోర్టర్ జంగారెడ్డిగూడెం : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసినటువంటి కాపు కార్తీకమాస సమారాధనకు కాపు సమితి వారి ఆహ్వానం మేరకు ఏజెన్సీ టైగర్ శ్రీ కరాటం రాంబాబు గారు, పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు గారు,జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కరాటం సాయి గారు, ఎమ్మెల్యే కొత్తపల్లి సుబ్బారాయుడు గారు కార్తీకమాస వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలువురికి సహాయానిధి చెక్కులు పంపిణీ చేసిన



పొన్నూరు నవంబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని పలువురు అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన చింతలపూడి రామాంజనేయులు , పొన్నూరు పట్టణ నిడుబ్రోలు కు చెందిన కాటూరి దేవేంద్రనాథ్, పొన్నూరు పట్టణం సాంబశివ నగర్ కాలనీకి చెందిన షేక్ దిల్షాద్ బేగం లకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపుకి కీలకపాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





పోలవరంనవంబర్ 24. జనం రిపోర్టర్:ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా ప్రచారం చేసిన అన్ని స్థానాల్లో మహాయుతి కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. డేగ్లూర్, భోకర్, లాతూర్, షోలాపూర్ నగరంలోని మూడు స్థానాలు, బల్లార్ పూర్, చంద్రాపూర్, పుణె కంటోన్మెంట్, హడ్సర్ పూర్, కస్బాపేట్ నియోజకవర్గాలలోని మహాయుతి అభ్యర్థులను గెలిపించాలని పవన్ కల్యాణ్ సభల్లో పాల్గొన్నారు. రోడ్ షోలు నిర్వహించారు. పవన్ కల్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాలు అన్నిటా విజయం దక్కడంతో మరోసారి 100 శాతం రిజల్ట్ మార్క్ అందుకున్నారు. లాతూర్ సిటీ, డేగ్లూర్ అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ తొలిసారి విజయం అందుకోవడం పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యం అని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోటి 10 లక్షల రూపాయలు





రేపల్లె నవంబర్ 24 జనం రిపోర్టర్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పేద ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో రేపల్లె నియోజకవర్గం లోని అనారోగ్యంగా ఉన్న బాధితులకు ఇప్పటివరకు కోటి పది లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ తెలియజేశారు ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రేపల్లెలో అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సుమారుగా 1 కోటి 10 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఎవరు అనారోగ్యంతో బాధపడకూడదనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక మంచి ఆలోచనతో చేయూత నందిస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గూడపాటి శ్రీనివాసరావు పంతాన్ని మురళీధర్ రావు గోగినేని పట్టాభి రామారావు రేపల్లె రామాంజనేయులు అనగాని శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల





(కనిగిరి నవంబర్ 24 జనంరిపోర్టర్ ) : కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం పలు వివాహవేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల శంఖవరంలో షైక్ నన్నేసాయుబు కుమారుడు షైక్ నాగూర్ షరీఫ్ వివాహ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కనిగిరి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ రహీం తమ్ముడు షైక్ ఖాజా రంతుల్లా కుమార్తె షేక్ రిజ్వాన వివాహ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలుతెలిపారు. ఈకాకార్యక్రమాలలో కనిగిరి మున్సిపాల్ చైర్మన్ షేక్ గఫార్, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం,వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఓకే రెడ్డి, పిసిపల్లి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, హనుమంతునిపాడు మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి,మూలే మాలకొండరెడ్డి,సర్పంచ్ లోకిరెడ్డి అంకిరెడ్డి, గుదే రమణయ్య,బాలు రామిరెడ్డి, సర్పంచ్ దామిరెడ్డి నాగేంద్ర,సూరసాని మోహన్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, డిష్ జిలాని, ముక్కువేంకటేశ్వర రెడ్డి,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మొగుళ్లూరు %ూ=%, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ళ శ్రీను, దాదిరెడ్డి మాలకొండరెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## హాలో మాల.. చలో హైదరాబాద్...
## మాలల సింహ గర్జన సభ విజయవంతం చేద్దాం...

వర్గీకరణ పై ప్రధాని మోడీ చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ బిల్లుపెట్టు....

పసుల రాంమూర్తి మాలమహానాడు జాతీయ అధ్యక్షులు.....



రామగుండం: జనం రిపోర్టర్ : రామగుండం:నవంబర్ 24. గోదావరిఖని పట్టణంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు దేవి లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో హాలో మాల... చలో హైదరాబాద్.. కరపత్రాలు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి,రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్త మాల పుల్లయ్య, నేషనల్ సెక్రెటరీ కాసర్ల యాదగిరి, బొజ్జ శరత్ రావు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు అరె దేవ కర్ణ, రాష్ట్ర మహిళ కార్యదర్శి గంట భబిత, నారరల్ల పురుషోత్తం,కత్తెర మల్ల రమేష్, కుమార్, చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. డిసెంబర్ ఒకటవ తేదీన మాలలందరూ పెద్ద సంఖ్యలో వచ్చి మాల సింహ గర్జన విజయవంతం చేయాల్సిందిగా కోరారు. దొంగ దారిలో సుప్రీం కోర్టు ద్వారా తీర్పు ఇప్పించడం బావ్యం కాదు అని డా పసుల రాంమూర్తి అన్నారు. దమ్ముంటే ప్రధాని మోడీ పార్లమెంట్ లో వర్గీకరణ పై బిల్లు పెట్టాలని డిమాండు చేశారు. పార్లమెంట్ ఆమోదం పొందని బిల్లు సుప్రీం కోర్టు జడ్జి లకు ఆశలు చూపి, రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు అని మండీ పడ్డారు. మంద కృష్ణ మాదిగ 30 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమించాలని, లేకుంటే బహుజన ప్రజలు దాడి చేస్తే గుజరాత్ వెళ్లి బతకాలి అని అన్నారు.

## ట్రాఫిక్ నకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



నార్పల:నవంబర్ 24. జనం రిపోర్టర్: ట్రాఫిక్ నకు అంతరాయం కలిగిస్తే లాఠీకిపని చెప్పాల్సి వస్తుందని ఎస్ఐ సాగర్ హెచ్చరించారు. స్థానిక పాత బస్టాండ్ ఏరియాలో వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ నకు అడ్డంగా వాహనాలను నిలిపితే కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. ఎస్సై తోపాటు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు తప్పకుండా లైసెన్సులు కచ్చితంగా ఉండాలని తెలిపారు. అధికంగా ప్రయాణికులను ఆటోలలో ఎక్కించుకునే ప్రయాణిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటానని ఎస్ఐ సాగర్ హెచ్చరించారు.

## కార్మిక ,రైతు సంఘాల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె నవంబర్ 24 జనం రిపోర్టర్ : కార్మిక,రైతుసంఘాలు కోరుతూ కరపత్రాలు ఆవిష్కరణ....రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 26వ తేదీ ప్రదర్శనలు జయప్రదంచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ పిలుపు.. సీఐటీయూ కార్యాలయంలో కార్మిక, ప్రజా సంఘాలు ఉమ్మడిసమావేశం ఆనంతరం కర పత్రాలు ఆవిష్కరణ చేసినా ఆనంతరం కేంద్రప్రభుత్వ,కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13కేంద్ర కార్మిక సంఘాలు,500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలలో నవంబరు 26 దేశవ్యాప్త నిరసనలు పిలుపులో భాగంగా బాపట్ల జిల్లా కేంద్రంలో పెద్దసంఖ్యలో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదంచేయాలని పిల్లునిచ్చారు. మోడీప్రభుత్వం ముందు దేశవ్యాప్తంగా కార్మికులు,రైతులు పదేళ్లక్రితం పెట్టిన 15డిమాండ్లలో ఏఒక్క కోర్కెను మోడీ ప్రభుత్వ నెరవేర్చలేదని విమర్శించారు.మధ్యతరగతి ప్రజలు పన్నులు చెల్లించలేక పేదరికంలోకి జారుకుంటున్నట్లు,నివేదికలు తెలియజేస్తున్నాయని,రైతులు,కార్మికులు మరింత పేదరికంలోకి నెట్టబడడానికి మోడీప్రభుత్వ,ప్రజావ్యతిరేక విధానాలే కారణమని తెలియజేశారు.ఇదే సందర్భంలో కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను మాఫీచేసి ప్రపంచ కుబేరుల స్థానంలో అదానీ,అంబానీలు ఎదగడానికి మోడీప్రభుత్వం నిస్సిగ్గుగా సహాయపడుతుందన్నారు.రైతుల పంటలకు గిట్టుబాటుధర చట్టం చేయాలని,ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా ధరలకు అనుగుణంగా కనీసవేతనం 26 వేలు చెల్లించాలని, పరిశ్రమలలో కార్మికుల జీవితాలకు భద్రత కల్పించేలా సేఫ్టీ సౌకర్యాలు కల్పించాలని, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికులను బానిసత్వం నుండి విడుదల చేయాలని,కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంటరుణాలు, నష్టపరిహారంచెల్లించాలని, ఉపాధిహామీ కార్మికులకు 200రోజుల పనిదినాలను కల్పించి రోజు వేతనం 600చెల్లించాలని,విశాఖఉక్కు, రైల్వే,ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని,కేంద్ర,రాష్ట్రప్రభుత్వ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టులు నిరుద్యోగులతో తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26 బాపట్ల జరిగే ప్రదర్శనకి కార్మిక,కర్షక ఐక్య ధర్నాలో పెద్దసంఖ్యలో నిరుద్యోగులు, కార్మికులు,రైతులు,కౌలురైతులు,ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మిక సిఐటియు,రైతు,కౌలురైతు సంఘాలు కే. ఆశీర్వాదం,కె.ఝాన్సీ,జె.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు...

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన టిడిపి నేతలు



నార్పల:నవంబర్ 24. జనం రిపోర్టర్: గార్లదిన్నె సమీపంలోని తలగాసిపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు నార్పల మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) శింగనమల మండలానికి చెందిన టిడిపి నేత దండు శ్రీనివాసులు 80 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామంలో మృతుల అంత్యక్రియల్లో వీరు పాల్గొని మృతులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో పేద దళిత కుటుంబాలకు చెందిన వ్యక్తులు మృతి చెందడం బాధాకరమని ఆకుల విజయకుమార్ బాబు, దండు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సాయాన్ని అందించిందని తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు వేణు, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు, ఆర్.ఎం.పి వైద్యులు ఇస్మాయిల్, కొత్తమిద్దె నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## దుబాయిలో సుద్ధపల్లి వాసి మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24. జనం రిపోర్టర్: డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన మేకల హరీశ్(40) గుండెపోటుతో దుబాయిలో మృతి చెందాడు. హరీశ్‌కు భార్య రాజమణి, ఇద్దరు కుమారులు ఉన్నారు. 15 ఏళ్లుగా బతుకు దెరువు కోసం దుబాయి వెళు న్నాడు. శనివారం మధ్యాహ్నం ఛాతిలో నొప్పుందని తన స్నేహితులకు చెప్పగా.. వారు వెంటనే హరీశ్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్య లో మృతి చెందాడు.

## 9వ అపెక్స్ ఇండియా హెచ్ఆర్ అండ్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024లో 4 అవార్డులను కైవసం చేసుకున్న -రామగుండం ఎన్టిపిసి....









రామగుండం: నవంబర్ 24. జనం రిపోర్టర్: రామగుండం 9వ అపెక్స్ ఇండియా హెచ్ఆర్ అండ్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024లో 4 అవార్డులను కైవసం చేసుకుంది. రిజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు రామగుండం, తెలంగాణ, అపెక్స్ ఇండియా ఫౌండేషన్ ద్వారా ప్రతిష్టాత్మకమైన లీడర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అవార్డ్ 2024తో సత్కరించారు. గోవాలోని తాజ్ సిడేడ్ డి గోవా హెరిటేజ్ హోటల్‌లో ఈ అవార్డును ప్రదానం చేశారు. దీనిని గోవాలో 23 నవంబర్, 2024న. క్రింది విభాగాలలో అందించారు. 1. అపెక్స్ ఇండియా టెక్నాలజీ ఎక్సలెన్స్‌లో ప్లాటినం,2. హెచ్ఆర్ ఎక్సలెన్స్‌లో బంగారం, 3. ట్రైనింగ్ ఎక్సలెన్స్‌లో గోల్డ్, 4. థర్మల్ పవర్ సెక్టార్ కేటగిరీలో ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీలో బంగారం కైవసం చేసుకున్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహ కుమార్తె వివాహ వేడుకలు



గుడిబండ నవంబర్ 24. జనం రిపోర్టర్: గుడిబండ మండల కేంద్రంలో టీటీడీ కళ్యాణ మండపంలో మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహప్ప కుమార్తె వివాహ వేడుకలు వైభవంగా ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వైటి ప్రభాకర్ రెడ్డి,ఈరన్న ,సుధాకర్, హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ, స్థానిక సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్, జి.బి సుధాకర్ దళిత నాయకుడు బిహెచ్ రాయుడు,అమరాపురం జడ్పిటిసి సారక్క నరసింహ మూర్తి, వీరశైవ లింగత్ అధ్యక్షులు దుర్గేష్ తెదేపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీరామప్ప బూదిపల్లి నాగభూషణ్ శశిభూషణ్, సర్పంచులు జగదాంబ కృష్ణప్ప రుద్రమ్మ హనుమంతరాయప్ప, తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యోత్స్న శ్రీ పుట్టినరోజు వేడుకలు



నవంబర్ 24 పొదిలి జగన్ రిపోర్టర్ : ఈరోజు తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామం -రామచంద్రాపురం వాస్తవ్యులు శ్రీ వీరు బండి గారు, శ్రీమతి కుమారి గారు దంపతుల కుమార్తె జ్యోత్స్న శ్రీ పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగ్ దక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో తిరుగుతున్న పేదలకు భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## హిందూ బంధువుల వనభోజనం



వేటపాలెం నవంబర్ 24 (జనం రిపోర్టర్) మండల పరిధిలోని కార్తీక మాసం సందర్భంగా హిందూ బంధువులు అందరూ కలిసి సామూహిక వనభోజనములు ఆదివారం నిర్వహించినట్లు తెలిపారు. వేటపాలెం నుండి కొత్తపాలెం వెళ్లే రోడ్డులో గల దత్త క్షేత్రం నందు కార్తీక మాస వన భోజన మహోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వేటపాలెం పెద్దలు గోల్లపూడి సీతారాం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ వేటపాలెంలో కార్తీక మాస వనభోజనం ఏర్పాటు చేసుకోవడం అనేది 85 సంవత్సరముల నుంచి జరుగుతాఉన్నది అన్ని తెలిపారు. పెద్దలు అనుసరించినటువంటి విధానంగా, ఆనవాయితీగా ఇప్పటికీ కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం అనేది జరుగుతున్నది అని అన్నారు. కన్వీనర్ యిరుపని సాంబశివరావు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన హిందువులు అందరికీ అభినందనలు తెలియజేశారు. దత్త క్షేత్ర అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ హిందూ బంధువులు అందరూ కూడా ఐకమత్యంగా ఉండి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం అనేది చాలా సంతోషము అన్ని హిందూ దేవుళ్ళు అనేకమంది ఉన్న హిందువుల్లో అనేక కులాలు ఉన్నా హిందూ తత్వము, ఆధ్యాత్మికత ఒక్కటే అని అంటూ ,పెద్దలు అనుసరించిన ఈ యొక్క కార్యక్రమాన్ని నిరతాన్నదాత సీతారాం ఎంతో శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని కొనసాగింప చేయుట చాలా సంతోషంగా ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర కన్వీనర్ ప్రమీల దేవి, విశ్రాంత ప్రిన్సిపాల్ నాగమాంబ , విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వర రావు, జ్యోతిర్మయి దేవాంగ సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ రవిబాబు గారు, ప్రోబస్ క్లబ్ అధ్యక్షులు పున్నయ్య,మండల ఆర్యవైశ్య పెద్దలు శ్రీమన్నారాయణ , కొల్లూరు గోపాల రావు, నున్నా శివ ప్రసాద్ రావు, కరణం మురళీకృష్ణ , అక్క బాబు,డాక్టర్ బదరీ, మాణిక్యరావు, కాలేజ్ కరస్పాండెంట్ వాసుదేవ రావు,శ్రీమతి ఇందిర,భారతి , భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# 26 న జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయండి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) /నవంబర్ 24 : ఈరోజు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతాంగ వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడా పెట్టుబడిదారులకు ఆర్థికపరమైన మినహాయింపులను ఈ దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 47 కోట్ల మంది కార్మికుల కు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తుందన్నారు. రైతాంగ వ్యతిరేక బిల్లులు తీసుకొచ్చి రైతుల పండించిన పంటకు మద్దతు ధర లేకుండా, విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి విద్యుత్ ప్రైవేట్ ఉంటుందని అన్నారు, కావున కేంద్ర కార్మిక సంఘాలు రైతాంగ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన ర్యాలీలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు, కార్యదర్శి అనిల్, నాయకులు కండ్లకోయ గంగాధర్, రాధా కుమార్, సఖి సురేష్ , అలీ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగ గంగాధర్ ను సన్మానించిన ఏ ఈ ఓ లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) /నవంబర్ 24/ : వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈవో) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగ గంగాధర్ ను నిజామాబాద్ లోని ఆయన నివాసంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక అధ్యక్షుడు రాజ్ కుమార్ బదావత్ మాట్లాడుతూ.. శాఖలో నూతనోత్తేజాన్ని నింపే దిశగా, వ్యవసాయ విస్తరణను పటిష్టం చేసే ఉద్దేశంతో ఆదర్శ రైతు వ్యవస్థ పునరుద్ధరణతోపాటు ఆత్మ కమిటీల నియామకం కోసం కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదర్శ రైతులు వ్యవసాయ శాఖ తో మమేకమై కలిసి పని చేసే విధంగా వారికి జాబ్ చార్ట్, కనీస విద్యార్హతలు, కనీస గౌరవ భృతి ఉండే విధంగా కృషి చేయాలని గడుగు గంగాధర్ ను ఏఈవోలు కోరారు. ఐక్య వేదిక అధ్యక్షుడితోపాటు నిర్మల్, నిజామాబాద్ జిల్లాల ఏఈవోలు రాజు నాయక్, నృపేష్, జ్ఞానేశ్వర్, చక్రపాణి, శరత్, సంధ్య రేఖ, కృష్ణ రెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్లపల్లి ఉపాధ్యాయునికి స్టేట్ బెస్ట్ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయ అవార్డు





వేటపాలెం నవంబర్ 24 (జనం రిపోర్టర్) సాంఘిక శాస్త్రాన్ని సమున్నత శాస్త్రంగా అభివృద్ధి చేయటానికై ఆంధ్ర ప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం(ఏ. పి.యస్. యస్.టి.ఎఫ్) 2017లో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడింది. ప్రతి సంవత్సరం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్ర సబ్జెక్టు లో ఉత్తమ సేవలు అందించిన 26 జిల్లాల లోని ఉపాధ్యాయులకు స్టేట్ బెస్ట్ సోషల్ స్టడీస్ టీచర్ అవార్డు ను ప్రధానం చేసి సత్కరిస్తుంది. ఈ సంవత్సరం ఏ.పి.యస్. యస్.టి. ఫ్ . రాష్ట్ర కార్యవర్గం బాపట్ల జిల్లా నుండి జి.ప.హైస్కూలు, పందిళ్లపల్లిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఏ.పి.యస్.యస్. టి.ఎఫ్. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమ్మిటి వేణుగోపాలరావు ను సోషల్ స్టడీస్ కు అతను చేసిన సేవలకు గాను స్టేట్ బెస్ట్ సోషల్ టీచర్ గా ఎంపిక చేసి, విజయనగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో శాలువా, మెమోంటో, సర్టిఫికెట్, మెడల్ తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పందిళ్లపల్లి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ చెరుకూరి రాంబాబు, తోటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.

# తొమ్మిది మంది సీఐలు బదిలీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 24/ : మల్టీ జోన్-1 పరిధిలో తొమ్మిది మంది సీఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆదివారం ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఐజీపీ కార్యాలయంలో వెయిటింగ్లో పలువురికి పోస్టింగ్ ఇచ్చారు. మల్టీ జోన్ 1 డిజిపి కార్యాలయం వెయిటింగ్ లో ఉన్న సతీష్ కుమార్ ను నిజామాబాద్ సిసిఆర్బికి, డిసిఆర్బి ఆదిలాబాద్ లో ఉన్న పబ్బా ప్రసాద్ న్యూ నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్హెచ్ఓ గా, ట్రాఫిక్ ఎస్హెచ్ఓ గా ఉన్న వీరయ్యను నిజాంబాద్ కు బదిలీ చేశారు. జగిత్యాల సీసీఎస్ లో ఉన్న లక్ష్మీనారాయణను మానకొండూర్ కు, మానకొండూర్ ఎస్ హెచ్ వో సాధన్ కుమార్ ను రాజన్న సిరిసిల్ల సీసీఎస్ కు, వెయిటింగ్ లో ఉన్న అల్లం రాంబాబును నిర్మల్ డీఎస్ బీకి, మున్నూరు క్రిష్ణను నిర్మల్ సీసీఎస్ కు, నరహరి నిర్మల్ డీసీఆర్ బీకి బదిలీ అయ్యారు.

# ఘనంగా శ్రీ వైఖానస పరిషత్ కార్తీక వన సమారాధన



రేపల్లె నవంబర్ 24 జనం రిపోర్టర్ : శ్రీ వైఖానస పరిషత్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుందని కార్యవర్గ సభ్యులు రొంపిచర్ల విజయ సారథి తెలియజేశారు ఆదివారం పట్టణంలోని రాచూరి జమీందారు గారి కోట ఆవరణములు శ్రీ వైఖానస పరిషత్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు .. స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో సత్యదేవుని వ్రత కార్యక్రమం నిర్వహించారు అనంతరం మహిళలకు మ్యూజికల్ చైర్ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వైఖానస పరిషత్ అధ్యక్షులు మేడూరి శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ హిందూ నిజాన్ని అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో వైఖానస పరిషత్ సభ్యులు పాల్గొన్నారు

# సింగరేణి అనుబంధ సంస్థ ఏపీ హెవీ మిషనరీ, ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఆప్మెల్)ను కేంద్ర జోక్యం చేసుకొని తెలంగాణకే అప్పగించాలి.....

## వినతి పత్రం అందించిన డీహెచ్పీఎస్ నేత మద్దెల దినేష్.....




రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:నవంబర్ 24. సింగరేణి కొంగు బంగారం సిరుల తల్లి సింగరేణి నల్ల బంగారం, తెలంగాణకు గుండెకాయ లాంటిదని తెలంగాణలో సింగరేణి లేనిది ఊహించలేనిది, ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న అప్మేల్ తెలంగాణ రాష్ట్రానికి చెందాలని , సింగరేణికే దక్కాలని ఆప్మెల్ తెలంగాణదే దీనితో పాటు కేంద్రానికీ హక్కులున్నాయని ఏపీకి అసలు వాటాయే లేదని, దానికి అనుకూలంగా షీలాభిడే కమిటీ నివేదిక భూములు, ఆస్తుల కోసమే ఏపీ ఎత్తుగడ వేస్తుందన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్లకు డిహెచ్పిఎస్ దళిత కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ ఆదివారం భాస్కర్ రావు భవన్లో వారికి కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.. సింగరేణి అనుబంధ సంస్థ ఏ.పి హెవీ మిషనరీ, ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఆప్మెల్)ను స్వాధీనం చేసుకోవాలనే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎత్తుగడ మానుకోవాలని, విభజన చట్టాన్ని తప్పుగా అన్వయించి, అత్యంత విలువైన ఆస్తులున్న ఆప్మెల్ ను తమ వశం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి, కేంద్రానికి సింగరేణిలో ప్రధాన వాటా ఉన్నందున ఆప్మెల్పై ఈ రెండింటికే పూర్తిగా హక్కు ఉంటుందని, తెలంగాణకు, కేంద్రానికి నష్టం కలిగిస్తూ, ఏపీ ప్రభుత్వానికి లాభం చేకూర్చేలా షీలాభిడే కమిటీ నివేదిక ఇవ్వడాన్ని ఖండించాలన్నారు. ఎపికే ఆప్మెల్ చెందుతుందని షీలాభిడే కమిటీ ఏపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, తొమ్మిదో షెడ్యూలు సంస్థల విభజనలో తెలంగాణకు అన్ని విధాల అన్యాయం చేసిందని, తాజాగా ఆప్మెల్ నివేదికతో ఇది రుజువైందని, ఏపీ ప్రభుత్వం సైతం విభజన చట్టానికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకించాలన్నారు. ఏ రకంగా చూసిన ఆప్మెల్ తెలంగాణకే దక్కాలన్నారు. షెడ్యూలు-9 లో ఉన్న సంస్థల విషయంలో వివాదాలు, సందేహాలు ఉత్పన్నమయితే కేంద్రం జోక్యం చేసుకొని పరిష్కరించాలని, విభజన బిల్లులోని సెక్షన్ 71(ఎ)లో పేర్కొందని తెలియజేస్తున్నాం. సింగరేణికి ఆప్మెల్ అనుబంధ సంస్థ ఆప్మెల్లో సింగరేణికి 81.54 శాతం, ఏపీఐడీసీకి 5.79 శాతం, ఉమ్మడి రాష్ట్రానికి 0.86 శాతం, పబ్లిక్ షేర్ హోల్డర్లకు 11.81 శాతం వాటా లున్నాయనీ, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ దీనిలో 51 శాతం వాటా సింగరేణికి, 49 శాతం వాటా కేంద్రానికి ఉంది. ఏ ప్రాంతంలో ఉన్న సంస్థలు అదే రాష్ట్రానికి చెందాలని విభజన చట్టంలో నిర్దేశించిన విధంగా ఆప్మెల్ను తమకే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం పట్టుబట్టటం సరికాదన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు సింగరేణి ముక్తకంఠంతో తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తమ సంస్థ సింగరేణికి చెందిందని, ఏపీ ప్రభుత్వ పరిధిలోకి తాము రాబోమని, ఆప్మెల్ నిపుణుల కమిటీ సభ్యులు కూడ గతంలో పేర్కొన్నారు. ఆప్మెల్ సింగరేణికే చెందుతుందని స్పష్టం చేశారు. ఈ అభ్యంతరాలను పట్టించుకోకుండా షీలాభిడే ఆప్మెల్ను ఏపీకి కేటాయించాలని ప్రతిపాదించాడం సరికాదని, దీనిని తెలంగాణ ప్రజలు, సింగరేణి తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, ఆప్మెల్లో ఏపీకి 0.5 శాతం వాటా కూడా లేదు, అలాంటప్పుడు షీలాభిడే కమిటీ నివేదిక ఎలా ఇస్తుంది...? ఏపీ ప్రభుత్వం కూడా సంస్థ తమదే అని వాదించడం అసమంజసం. ఏపీ వైఖరితో సింగరేణికి, అందులో వాటాలున్న తెలంగాణకు, కేంద్రానికి నష్టం కలుగుతుందన్నారు. ఆప్మెల్కు విజయవాడలోనూ, దానికి సమీపంలోని కొండపల్లిలో విలువైన ఆస్తులున్నాయి. అమరావతికి 8 కిలోమీటర్ల దూరంలో దాదాపు 250 ఎకరాల భూమి, ఆటో నగర్లో 30 ఎకరాల భూమి ఇలా మొత్తం దాదాపు 1000 కోట్లు విలువ చేసే భూములు అప్మెల్ ఆస్తిగా ఉన్నాయని, వాటి కోసమే ఏపీ ఆప్మెల్ను హస్తగతం చేసుకోవాలని చూస్తోంది. ఏపీ ప్రభుత్వ చర్యలకు అడ్డుకట్ట వేయాలని ఆప్మెల్ తెలంగాణకే కేటాయించాలని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సింగరేణి సి %డ% ఎం డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో పాటు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి లతో చర్చించి, రాష్ట్రానికి సింగరేణికి అప్పజేపితే వేల కోట్ల లాభాలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని, రేపు జరగబోయే స్ట్రక్చర్ సమావేశంలో చర్చించాలని డిహెచ్పీఎస్ ద్వారా కోరుతున్నాం అన్నారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా ఓపెన్ కాస్టకు అనుబంధంగా ఉన్న ఓబీ కంపెనీలు ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా రాజకీయ జోక్యంతో ఎక్కడో దూర ప్రాంతాల నుంచి ఉద్యోగాలు అమ్ముకుంటూ అధికార పార్టీ నేతలు మరియు దళారులు అదేవిధంగా ఓబీ కంపెనీల యాజమాన్యాలు స్థానిక ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులను విస్మరిస్తూ ఉద్యోగాలను అమ్ముకుంటూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. ఉదాహరణకు ఆర్జీవన్ ఓసీపీ-5 అనుబంధంగా ఉన్న పిసీ పటేల్ కంపనిలో స్థానికులకు అవకాశం ఇవ్వకుండా అధికార పార్టీకి చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధులు వారి అనుచరులకు ఇతర ప్రాంతాలకు వలసవాదులకు ఉద్యోగాలు అవకాశం కల్పిస్తూ సానికులను మోసం చేయడం బాధాకరమని, దీనికి సంబంధించి హైకోర్టును ఆశ్రయించినప్పటికీ 80% స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెప్పినప్పటికీ, సింగరేణి యాజమాన్యం, పిసీ పటేల్ కంపనీ మరియు అధికార పార్టీ నేతలు కొందరు దళారుల అవతారమెత్తి ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని, మీరు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ పక్షాన సింగరేణి సిఎంఎండి దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగులకు న్యాయం చేయగలరని మీకు విజ్ఞప్తి చేస్తున్నాం అని అదేవిధంగా గోదావరిఖని ప్రాంత ప్రజలు ముఖ్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ మరియు ప్రజా సంఘాలు దాదాపు పదేళ్ళ పోరాట ఫలితంగా అప్పుడున్న ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో పోరాడి 520 కోట్ల రూపాయల నిధులతో గోదావరిఖనిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సింగరేణి కార్మికులు వారి కుటుంబాల సౌకర్యార్థం కొరకు ప్రత్యేకంగా 50 పడకల బెడ్లు, సౌకర్యం, ఐసియు ఏర్పాటు చేయాలని అదేవిధంగా విద్యార్థుల సీట్లు 30 శాతం రిజర్వేషన్లను కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్ష కార్యదర్శులను పై విషయాలన్నిటిని కూలంకుషంగా స్ట్రక్చర్ సమావేశంలో చర్చిస్తారని ఆశిస్తున్నామని మద్దెల దినేష్ తెలిపారు. ఇంకా ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏర్రల రాజయ్య, శ్రనివాస్, వై. లెనిన్, తోడుపునూరి రమేష్ కుమార్, ఎం,ఏ గౌస్, ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పదినెలల్లోనే ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 24/ : పదినెలల్లోనే ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్దేనని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం హైదరాబాద్లోని తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, బీసీ సంఘాల నాయకులతో మాట్లాడారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారినవారిని ప్రజలు క్షమించరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని దిశానిర్దేశం చేశారు. జగిత్యాల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, తనకూ ఇక్కడి ప్రాంతంతో ఆత్మీయ అనుబంధముందని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జెడ్పీ ఛైర్పర్సన్ వసంత సురేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు. సోమవారం కులగణన కమిషన్కు రిపోర్ట్ అందజేయనున్నట్లు కవిత తెలిపారు.

# రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ చోరి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 24/ : నిజామాబాద్ నగరంలోని పెద్ద బజార్ చౌరస్తాలో ఆదివారం వేకువజామున ద్విచక్ర వాహనాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. ప్రధాన చౌరస్తాలోని జెర్సీ పాల వ్యాపారి విజయ్ సంగ్వాయికి చెందిన వాహనం చోరీకి గురైంది. ఉదయం 3.30 గంటల సమయంలో ఆయన లేచి చూసేసరికి వాహనం కనిపించలేదు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ స్టేట్ స్వేచ్ఛ ఆటో లిటిప్పర్ యూనియన్

## గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ నవంబర్ 24 : తెలంగాణ స్టేట్ స్వేచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ చైర్మన్ గా దౌపాటి మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నిక శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశంలో యూనియన్ చైర్మన్ ఎత్తిరి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రైవేటు ఉద్యోగస్తుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో మల్లేష్ కు నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపా రు స్వేచ్ఛ ఆటో కార్మికులకు అండగా ఉంటామని ఎవరికి ఏ ఆపద వచ్చినా తన ముందుండి కొట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ముందు ముందు మనమంతా ఐక్యతతో ఉండి మన సమస్యపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకటేశ్వరరావు ప్రైవేట్ డ్రైవర్ యూనియన్ చెవిటి వెంకన్న ఉప్పల్ సర్కిల్ కన్వీనర్ ఎడవెల్లి సన్నీ సికింద్రాబాద్ కోకన్వీనర్ ప్రవీణ్ బాలానగర్ కన్వీనర్ బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి అధికారుల బానిసలు కాదు....

## బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న అధికారుల వైఖరి ఖండిస్తున్నాం....



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:నవంబర్ 24. సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల అధికారుల వైఖరి రోజు రోజుకీ కక్షపూరితంగా ఉన్నది. కాంట్రాక్టు కార్మికుల అంటే కట్టు బానిసలుగా చూస్తున్న నేపథ్యం కొనసాగుతున్నది. కాంట్రాక్ట్ కార్మికుల మూలంగానే లాభాలు వస్తున్నాయని విషయాన్ని మరిచి కాంట్రాక్ట్ కార్మికులను ఉద్యోగ భద్రత లేకుండా చేయాలని అధికారులు అనేక కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రశ్నించే వారినీ, నిలదీసే వారిని కక్షపూరితంగా వ్యవహరించడం పనుల నుండి తొలగించడం, పని ప్రదేశాలు మార్చడం ముఖ్యంగా మహిళా కార్మికులను తీవ్ర వేధింపులకు గురి చేయడం కొనసాగుతున్నది. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తమ మాట వినలేదని, తమకు బానిసలుగా వ్యవహరించలేదని కుట్రతో టెండర్ పరిధి దాటి బయట టెండర్లల్లోకి పనులకు వెళ్లాలని, ఆదేశించడం అధికారుల నియంతృత్వానికి నిదర్శనం. ఇదే వైఖరి కొనసాగితే సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల నుంచి అధికారులకు ప్రతిఘటన తప్పదని తెలియజేస్తున్నాం. ఒక్కో అధికారి తమ ఇండ్లలో ముగ్గురు కాంట్రాక్టు కార్మికుల చేత వెట్టిచాకిరి పనులు చేయించుకుంటున్న పరిస్థితి ఉన్నది. సింగరేణి సంస్థ తమ సొంత జాగీర్ లాగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్ట్ కార్మికులు కూడా మనుషులేనని అధికారులు గుర్తించాలని తెలియజేస్తున్నామని, కాంట్రాక్ట్ కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం అధికారులు వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. యాజమాన్యానికి కార్మికులకు మధ్య కాంట్రాక్టర్ ఉన్నప్పటికీ ప్రత్యక్షంగా కార్మికులపై సింగరేణి యాజమాన్యమే నిరంకుశ చర్యలకు పాల్పడుతున్నది. సమస్య వచ్చినప్పుడు మాకేం సంబంధం లేదని తప్పించుకునే సింగరేణి యాజమాన్యం వేదింపులలో మాత్రం మేమే ముందు అని అంటున్నది. అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల పట్ల కక్షపూరిత వైఖరిని మానుకోవాలని, ఇండ్లలో పని చేయించుకునే విధానాన్ని స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నాం. లేనట్లయితే సింగరేణి వ్యాప్తంగా అధికారుల వైఖరికి నిరసనగా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేస్తున్నాం అని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ తెలిపారు.

# ఘనంగా గౌడ, శెట్టిబలిజల కార్తీకవనసమారాధన



మొగల్తూరు: జనం రిపోర్టర్ నవంబర్ 24 : మండలంలోని నవుడూరుగరువు సంఘం ఆధ్వర్యంలో మండల గౌడ, శెట్టిబలిజల 30వ వార్షికోత్సవ కార్తీకవన సమారాధనను ఆదివారం మొగల్తూరులో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన గౌడ, శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, నరసాపురం జడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, గుబ్బల రాధాకృష్ణ, మండల నాయకులు మామిడిపెట్టి సత్యనారాయణ, గుబ్బల నాగరాజు, పాలా రాంబాబు, శీలబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి దేవస్థాన అన్నదాన సత్ర పర్యవేక్షకుడికి ఘన సన్మానం



అ వ ం ం చి ం త (చిన్నచింతకుంట) నవంబర్ 24 జనం రిపోర్టర్ : పాలమూరు జిల్లా పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం లో జాతర సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన సత్రం ను గత20 సంవత్సరాలు గా వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన దాసు అన్నదాన సత్ర పర్యవేక్షకుడుగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో దాసుకు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థానాధీశులు రాజ శ్రీ రాంభూపాల్ మెమొంటో బహుకరించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈ ఓ మదనేశ్వర్ రెడ్డి , బెల్లం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాకమండలంఎర్ర బోరు ఇరపమంగేశ్వరరావు పిల్లలఓణీల ఫంక్షన్ కి వచ్చినవైఎస్ఆర్సిపి మండల నాయకులు



ఎటపాక **నవంబర్ 24 జనం రిపోర్టర్** :ఈరోజుఅల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం విషాపురం పంచాయతీ ఎర్ర బోరు గ్రామం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఇరప మంగేశ్వరరావు కుమార్తెల ఓణీల అలంకరణ కు హాజరవటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట రామారావు మాజీ సొసైటీ డైరెక్టర్ కోడూరు నవీన్ కుమార్ సాక్షి విలేకర్ వసంతాల శివకుమార్ ధారా రమేష్ నల్ల గుంట సర్పంచ్ తెల్లంనవీన్ కుమార్ కురసం రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు

# ఫ్యాన్సీ నంబర్లు ఫుల్ క్రేజీ..

### లెక్కలేనంత డబ్బులు ఫ్యాన్సీ నెంబర్ల కోసం ఎగబడుతున్న వాహనాదారులు..

### రాష్ట్ర రోడ్డు రవాణా శాఖకు పెరిగిన ఆదాయం..




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 24/ : రవాణా శాఖకు ఫ్యాన్సీ నెంబర్లు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. తమకు నచ్చిన నంబర్ల కోసం వాహనదారులు ఎన్ని లక్షలైనా వెచ్చిస్తున్నారు. దీంతో గత ఆరు నెలల్లోనే నిజామాబాద్ జిల్లా రవాణా శాఖకు కేవలం ఫ్యాన్సీ నంబర్లపైనే రూ.25 లక్షలకు పైగా ఆదాయం సమకూరింది. టీజీ సిరీస్ ప్రారంభమయ్యాక జిల్లాలో టీజీ16 9999 నంబరును రూ.2,52,222 ధరకు ఓ కారు యజమాని దక్కించుకున్నారు. టీజీ16%ఏ%0009ను రూ.1,50,000లకు, టీజీ16%ఏ%0006ను రూ.1,11,110లకు చేజిక్కించుకున్నారు. ప్రధానంగా కార్ల యజమానులు కొన్ని నంబర్లను ఆన్ లైన్ వేలంలో అత్యధికంగా ధరకు పాడి దక్కించుకున్నారు. ఇలా పలు ఫ్యాన్సీ నంబర్ల ద్వారా గత ఆరు నెలల్లో రవాణా శాఖకు రూ.25,37,000ల ఆదాయం వచ్చింది.

## జిడికె 11వ ఇంక్లయిన్ ఏఐటియుసి పిట్ కార్యదర్శి గా నాయిని శంకర్ నియామకం...



రామగుండం :**నవంబర్ 24 జనం రిపోర్టర్** : రామగుండం :నవంబర్ 24. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ. ఇంక్లయిన్ ఏఐటియుసి మైన్ ఇంచార్జీ గా సిద్దమల్ల రాజు, పిట్ కార్యదర్శి గా నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గా గొడిశల నరేశ్ లను




నియమించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన జిడికె 11వ. ఇంక్లయిన్ పిట్ కమిటి డెలిగేట్ ల సమావేశం లో సభ్యులు ఏకగ్రీవంగా వారిని ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత నెలలో పిట్ సెక్రటరీ గా ఉన్న అకాల మరణం చెందినందున, పిట్ సెక్రటరీ ఎంపిక కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇట్టి సమావేశంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు ముఖ్య అతిధులుగా హాజరై సింగరేణి లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల మాట్లాడారని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, కే.శ్రీనివాస రావు , సోహెల్, బలుసు రవి, దాసరి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. నూతన పిట్ కమిటి కి శుభాకాంక్షలు తెలిపారు.

## కేసీఆర్ సినిమాను వీక్షించిన మాజీ చీఫ్ విప్



హసన్ పర్తి మండలం **నవంబర్ 24 జనం రిపోర్టర్** : జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్ నటించి,నిర్మించిన కేసీఆర్ చిత్రాన్ని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం రోజున వీక్షించారు.మొదట సినిమా చిత్ర యూనిట్ హీరో రాకేష్, దర్శకుడు అంజి, నటీనటులు మాజీ చీఫ్ విప్ తో కలిసి భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వరంగల్లోని రామ్ లక్ష్మణ్ థియేటర్లో చిత్ర యూనిట్ తో కలిసి సినిమా తిలకించారు అనంతరం మాట్లాడుతూ. రాకింగ్ రాకేష్ నటించి నిర్మించిన కేసీఆర్ చిత్రం ఎంతో హృద్యంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా చిత్ర బృందం అందరినీ అభినందించారు శాలువా పూల బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నాటి ఉద్యమ స్మృతులను గుర్తు చేసిందని తెలిపారు ఉద్యమ నాయకుడు, కేసీఆర్ ఉద్యమ సమయంలో నర్సంపేటకు పెళ్లికి వచ్చిన సంఘటనను ఉద్యమ నాయకులుగా నేను, పెద్ద సుదర్శన్ రెడ్డి మర్చిపోలేమన్నారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం నేపథ్యం సంగీతం అద్భుతంగా ఉందని,గోరేటి వెంకన్న ఇతరుల గాత్రం సినిమాకి ప్రాణం పోసిందని అన్నారు. కేసీఆర్ కు తెలంగాణకు పేగు బంధం ఉందని, ఈ చిత్రం అద్భుత విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులతో కలిసి సినిమాను వీక్షించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా పొందుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు

## డ్రగ్ అండ్ డ్రైవ్ చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 24/ : నిజామాబాదులో ఆదివారం కంటేశ్వర్ లో సాయంత్రం సుమారు 28 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి ట్రాఫిక్ ఎస్సై సంజువ్ తెలిపారు, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జరిమానాలు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దుతో పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినట్టుగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ట్వీట్ చేశారు. తాగినవారు.. రద్దీగా ఉండే ట్రాఫిక్ జంక్షన్లలో శిక్షగా ట్రాఫిక్ విధులను నిర్వహిస్తారు. వీరితోపాటు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు కూడా ఉంటారు. మద్యం తాగి వాహనాలు నడిపితే.. ఎలాంటి ప్రమాదాలు ఉంటాయోనని తెలియజేసేందుకు ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రాఫిక్ పోలీసులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుమన్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి సర్వం సిద్ధం..

### పెద్దపల్లి ప్రాంత రైతన్నల దశబ్దాల కల నెరవేరబోతోంది...

### పెద్దపల్లి ప్రాంత రైతన్నల నీటి కష్టాలు తీరనున్నాయి...



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:నవంబర్ 24. పత్తిపాక ప్రాజెక్టును నిర్మిస్తామని గత 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్, మాజీ భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గార్లతో కలిసి ఆదివారం రోజున స్థలాన్ని పరిశీలన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా



పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. జలాలను మెదక్ జిల్లాకు, సిరిసిల్ల ప్రాంతానికి తీసుకువెళ్లిన బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత రైతాంగానికి తీరని మోసం చేశారని మండిపడ్డారు. పత్తిపాక ప్రాజెక్టు నిర్మిస్తామని స్వయంగా ఇక్కడికి వచ్చి సీఎం కేసీఆర్ ఎన్నోసార్లు ప్రకటించి మాట చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామని ప్రకటించిన, ఈ దిశగా అడుగులు ముందుకు వేస్తోందని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు, తామంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి తో పత్తిపాక నిర్మాణం కోసం ప్రకటన చేయించడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణం పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీనివల్ల పెద్దపల్లి జిల్లాలో, నియోజకవర్గంలో ఎప్పటికీ సాగునీటి సమస్య ఉండదని, జిల్లాలోని శ్రీరాంసాగర్ డి 86, డి 83 కెనాల్ ల కాల్వ చివరి ఆయకట్టు వరకు పుష్కలమైన నీరు అందించడం జరుగుతుందని, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగాయని చెప్పారు. ఎగువ, దిగువ ప్రాజెక్టులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత భూములకు సాగునీరు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టును నిర్మించిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పంటలు ఎండిపోవాలని, ప్రాజెక్టులు నిర్మించవద్దని , తద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని బీఆర్ఎస్ నేతలు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. వారు అలాగే ఏడుస్తూ రాజకీయంగా బొందలో కలిసిపోవడం ఖాయమన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి పెద్దపల్లి ప్రాంత రైతన్నల కష్టాలను తీరుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 26న.బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ముఖ్యనాయకులతో కెటిఆర్ ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు....

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్....




రామగుండం:**నవంబర్ 24 జనం రిపోర్టర్** : రామగుండం: నవంబర్ 24.మంగళ వారం 26న.బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం లో బిఆర్ఎస్ జిల్లా ముఖ్యనాయకులతో ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయాలని,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ఆదేశాల మేరకు సమావేశం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సమావేశానికి జిల్లా బిఆర్ఎస్ ఇంచార్జి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ హాజరవు తున్నారు. .వారితో పాటు పెద్దపల్లి నియోజవర్గం ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి, .మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకర్ హాజరవుతున్నరని, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా లోని గ్రామాల, డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉద్యమకారులు పాల్గొనాలని కోరుతున్నామని కోరుకంటి చందర్ తెలిపారు.నవంబర్ 29, 2009న. కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు 29న. జరిగే దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని, స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం,ఆనాడు కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ తెచ్చుడో అని తెగువ కనబరిచిన నాయకుడికి 3 కోట్ల మంది ప్రజలు ముక్త కంఠంతో అండగా నిల బడ్డారోజు, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి... కులాలకు, మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్,అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రం అయ్యింది. మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అవే నిర్బంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తున్నాయి. ఆనాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ గారి స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ప్రతి పౌరుని మీద ఉన్నది. కాంగ్రెస్ కు అధికారం ఇస్తే తెలంగాణ మళ్లీ అదే అంధకారమనే పరిస్థితి వచ్చింది. ఒక్క వర్గం కాదు...సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు. అందుకే దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది...కాంగ్రెస్ కబంధ హస్తల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవటానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ తరుచూ చెప్పేది. ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని, ఆ నాటి పాలనను కోరుకుంటున్నారు. దాని కోసం మా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన సందర్భం. నవంబర్ 29న. మన బిఆర్ఎస్ కార్యాలయాల్లో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందాం, తెలంగాణ పై కేసీఆర్ ఏ విధంగా చెరగని ముద్ర వేశారో మళ్లీ గుర్తు చేసుకుంటూ,రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుతాం అని అన్నారు. 29 నవంబర్ రోజు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కదం తొక్కాలని పార్టీ నేతలకు పిలుపు ఇవ్వడం కోసం సమావేశం కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం అని తెలిపారు.ఈ దుర్మార్గ కాంగ్రెస్, బీజేపీ లకు బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని సకాలంలో అందరు హాజరై సమావేశం ని వికయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ కోరారు...

## రేపల్లె మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఎంపిక



రేపల్లె **నవంబర్ 24 జనం రిపోర్టర్** :రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ డా"ఈవూరు గణేష్ అధ్యక్షతన ఈ రోజు రేపల్లె రూరల్ మండలం కన్వీనర్ అభ్యర్థి ఎంపిక నిమిత్తం మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా ఒక సైనికుడిలా పని చేసే వ్యక్తిని ఎంపిక చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కార్యకర్తల నుండి సలహాలు సూచనలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరు నియోజకవర్గం ఇంచార్జ్ అశోక్ బాబు గారు పాల్గొనడం జరిగింది...

## గుడిబండ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ చేసిన డి.ఎస్పి వై.వెంకటేశ్వర్లు



గుడిబండ నవంబర్ 24 :జనంరిపోర్టర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో పెనుగొండ డిఎస్పి ఆకస్మిక తనిఖీ చేశారు అలాగే పోలిస్టేషన్లో రికార్డులు పరిశీలించారు.ఈ క్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చింది అన్నారు.మండల కేంద్రంలో, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా చోరీలు, నేరాలు,అరికట్టవచ్చు అన్నారు. గ్రామాల్లో నిఘా ఉంచి మట్కా,పేకాట,కర్ణాటక మద్యం ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ లు వంటి కార్యకలాపాలు పై ప్రత్యేక నిఘా ఉంచాలి అని పోలీసులకు సూచించారు. మడకశిర,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ,ఏ.రాజుకుమార్,గుడిబండ సబ్ ఇన్స్పెక్టర్,ఏ.ముని ప్రతాప్,ఏ.ఎస్.ఐ చంద్రశేఖర్,కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ,పాతన్న,చంద్రనాయక్,హెూం గార్డ్ రామప్ప పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన ను విజయవంతం చేయాలి

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు




అమరచింత గద్వాల నవంబర్ 24 జనం రిపోర్టర్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు తలపెట్టిన సింహ గర్జనను డిసెంబర్ 1 న హైదరాబాదులో జరుగు మాలల మహాసంగ్రామ సభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ఆదివారం రోజు దళిత ఐక్యవేదిక కార్యాలయంలో మాలల మహాసంగ్రామ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ మాలలు అందరూ ఉద్యమించక తప్పదన్నారు. ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికిన రాజకీయ పార్టీలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. మాలలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు. ముందు తరం పిల్లల భవిష్యత్తు నాశనం కాకుండా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు. ఈ సింహగర్జనకు ప్రతి పల్లె నుంచి ఇంటికి ఒకరు చొప్పున పాల్గొని సింహ గర్జన సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి కృష్ణ, వేణుగోపాల్, హనుమంతు, గణేష్, నరసింహ, రంగనాథ్, బంగి కృష్ణ, శారద తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఇండస్ట్రీలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకే ప్రాధాన్యత...- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ....




రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:నవంబర్ 24. హైదరాబాద్: పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ హిళలను పట్టించుకోలేదన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. మహిళా శక్తి కోసం పెద్దపల్లికి రూ. 20 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవ్ లప్ మెంట్ను ప్రోత్సహిస్తుందన్నారు. సైన్స్ అండ్ టెక్, భారీ పరిశ్రమల కమిటీలో ఒకడిగా ఉన్నానని, అనేక రకాల సహజవనరులున్న పెద్దపల్లి ప్రాంతంలో సిరామిక్ ఇండస్ట్రీ, భారీ పరిశ్రమలు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేయాలని ప్రయాణిస్తున్నానని అన్నారు. సొంత ఊర్లను వదిలి హైదరాబాద్ లో ఉద్యోగాలు చేయడానికి యువత సిద్ధంగా లేరు, పెద్దపల్లిలో ఇండస్ట్రీలు తీసుకువచ్చి ఆ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నా అని వ్యాఖ్యానించారు. నవంబర్ 25 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర ఎంపీలతో హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఇంటరాక్టివ్ మీటింగ్ నిర్వహించింది సీఐఐ. ఈ సమావేశంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్



హసన్ పర్తి మండలం నవంబర్ 24 జనం రిపోర్టర్ : పథకాల అమలు ప్రభుత్వ విచక్షణాధికారమని వెల్లడి అందులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పిన హైకోర్టు ప్రతీ అంశానికి గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదని స్పష్టీకరణ అవినీతి జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు సూచన హైదరాబాద్ గూడు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధి దారుల ఎంపిక కోసం నియమించిన ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విధాన నిర్ణయం ప్రకారం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి విచక్షణాధికారం ఉంటుందని చెప్పింది. అలాంటి అంశాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. ఇందిరమ్మ కమిటీలను సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.అయితే,ఏ ఉద్దేశం మేరకు పథకం ప్రారంభించారో దానికి విరుద్ధంగా అమలు జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు స్వేచ్ఛ ఇచ్చినది ఇందిరమ్మ ఇంటి పథకం కింద తొలిదశలో 4,50,000 గృహాలను నిర్మించాలని, లబ్ధి దారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సంకల్పించింది.ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ,మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి 2024, అక్టోబర్ 11న జీవో 33 జారీచేశారు. స్థానికులతో ఈ కమిటీలను కలెక్టర్ ఎంపిక చేస్తారు. పంచాయతీల్లో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి కమిటీ చైర్మన్‌గా ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు,మరో ముగ్గురు ఒక బీసీ, ఒక ఎస్సీ లేదా ఎస్టీ తప్పనిసరి సభ్యులుగా ఉంటారు.మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.ఈ జీవోను సవాల్ చేస్తూ ఏలేటితోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.వీటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు ఇటీవల వెలువరించారు పారదర్శకంగానే అమలు ఏఏజీ పిటీషనర్లు తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.ఎలాంటి అర్హతలు పేర్కొనకుండా సభ్యుల ఎంపిక చట్టవిరుద్ధం.ఇష్టం వచ్చిన వారిని,పార్టీలకు చెందిన కార్యకర్తలను సభ్యులుగా నియమించే ప్రమాదం ఉంటుంది. గ్రామ సభలు, వార్డు కమిటీల ప్రస్తావన లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడం సరికాదు.ఈ కమిటీలను రద్దు చేయాలి'అని కోరారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ. 'రాష్ట్రంలో ఇళ్లు లేని వారి కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.కమిటీలున్నా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేస్తారు.ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాకే ఎంపిక జరుగుతుంది. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు ప్రక్రియ సాగుతోంది.ఈ పిటిషన్లను కొట్టివేయాలి'అని చెప్పారు.

గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు.

'పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 6(8) ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు.ఈ కేసులో పంచాయతీలో కార్యదర్శి, మున్సిపల్ వార్డులో వార్డుస్థాయి అధికారి ప్రజాపాలన కింద వచ్చిన దరఖాస్తులపై సర్వే నిర్వహిస్తారు.యాప్‌లో కుటుంబంతోపాటు ఆదాయ వివరాలను నమోదు చేస్తారు. అర్హత ప్రమాణాల ప్రకారం లబ్ధిదారులను నిర్ధారిస్తారు. పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి స్వేచ్ఛ, విచక్షణ ఉంటుంది. యాప్, కమిటీలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఇలా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తుంది నచ్చిన వారిని కమిటీలు ఎంపిక చేసుకుంటాయని, పిటిషనర్లు భయపడటం అర్థంలేనిది'అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

## మాలల ఆత్మగౌరవం, రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి

### కాయితి శంకర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు




మెట్ పల్లి నవంబర్ 24 జనం రిపోర్టర్ : మాలల ఆత్మగౌరవం రాజ్యాంగ రక్షణ కొరకు మాలలంతా ఏకమై ఐకమత్యం తో పోరాడాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మెట్ పల్లి మండలం వేంపేటలో మాల సంఘం భవనంలో మాలల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాయితి శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మాలలు చాలా వివక్షకు గురవుతున్నారన్నారని నేటికి మాలలకు రాజ్యాంగ ఫలాలను అందించడంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు.మాలల హక్కుల, ఆత్మగౌరవం కోసం రాజ్యాంగ పరిరక్షణ మాలల హక్కుల కోసం డిసెంబర్ 1 తేదిన హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభలో వేలాది స్వచ్చంగా మాలలు హాజరై మాలల సత్తా చాటాలని కోరారు అనంతరం మాల సంఘ సభ్యులతో కలిసి సింహ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెట్టు దాస్ మాలమహానాడు నాయకులు లక్ష్మీనారాయణ, సంటి నరేష్, తలారి నర్సయ్య, కారెంగుల మారుతి, జలెంధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సాయం



కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్24): కోట్ పల్లి గ్రామానికి చెందిన బిలాల్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డి బిలాల్ చికిత్స నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య, మాజీ మత్యకార సంగం అధ్యక్షులు నక్కల బంధయ్య ల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రియాజుద్దీన్, కాంగ్రెస్ యువ నాయకులు గడ్డకింది దినేష్, బండి నర్సిములు, అక్రమ్, హైమద్, మహమ్మద్, అజామాత్ కురేషి, సీనియర్ నాయకులు విట్టల్, గడ్డకింది కృష్ణ, చాకలి రమేష్, ఉప్పరి రమేష్, ఇసమోద్దీన్ పాల్గొన్నారు.

## సూక్ష్మ జీవుల బారిన పడకుండా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

### జి జిల్లా వైద్య అధికారి అన్న ప్రసన్న...





రామగుండం: జనం రిపోర్టర్ రామగుండం :నవంబర్ 24. ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ వారోత్సవాల ముగించు కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి వాక్ తాన్ ర్యాలీ నీ పురవీధుల గుండా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. సరైన డాక్టర్ దగ్గర పరీక్ష చేయించుకుని సరియైన ఆంటీ బయాటిక్స్ మందులు సరైన డోసులో పూర్తి కాలం వాడాలని అన్నారు. సూక్ష్మజీవుల ఇన్ఫెక్షన్ బారిన పడకుండా చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మలవిసర్జన తర్వాత వంట వండుటకు ముందు ఆహారం భుజించుటకు ముందు చేతులు సబ్బుతో పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఒకరు వాడే మందులు మరి ఒకరు వాడకూడదని అన్నారు. ఈ విషయంలో ప్రజలు అవగాహన పెంచుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కిరణ్ డిప్యూటీ డిఎం ఎచ్ ఒ, మంథని , స్థానిక వైద్యులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కిరణ్, అనిల్ క్వాలిటీ మేనేజర్, వెంకటేశ్వర్లు డిప్యూటీ డెమో, రాజేష్ ఎం పి హెచ్ ఈ ఓ , పి ఎచ్ సి రాగినేడు రాఘవపూర్ యు పి ఎచ్ సి పెద్ద పెల్లి ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు , సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ సమావేశం లో క్వాలిటీ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయండి...

### గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులకు వినతి పత్రం ఇచ్చిన ఉద్యోగులు....




రామగుండం:జనం రిపోర్టర్ : రామగుండం:నవంబర్ 24. సింగరేణి ఆర్జీ వన్ క్వాలిటీ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న శాంప్లింగ్ మజ్దూర్ లు ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా, ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు శాంప్లింగ్ మజ్దూర్ లకు సంబంధించిన క్యాడర్ స్కీం లో పొందుపరిచిన, డెసిగ్నేషన్ మార్పుకు సంబంధించిన సమస్య పరిష్కారం గురించి వారిని కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ నెల 28న. కొత్తగూడెం లో జరిగె స్ట్రక్చర్ సమావేశంలో క్వాలిటీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ తో పాటు క్వాలిటీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వాముల మాల ధారణ



మల్లాపూర్, నవంబర్ 24 జనం రిపోర్టర్ : కోర్కెలు తీర్చే స్వామి మణికంఠుడు.. అయ్యప్ప అని భక్తితో తలిస్తే సమస్యల గండాలను దాటిస్తాడని భక్తుల నమ్మకం. 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష కఠోర నియమాలతో కూడుకున్నప్పటికీ, దాని వల్ల మానసిక ఆనందం, ఆత్మ పరిశీలన శక్తి, అపూర్వమైన ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని, ఫలితంగా అయ్యప్ప మాలధారుల సంఖ్య ఏటేటా పెరుగుతున్నది. కార్తిక మాసంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంటున్నది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కొత్త దామరాజు పల్లి గ్రామానికి చెందిన పలువురు స్వాములు ఆదివారం రోజున సౌడాల వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో 20 మంది స్వాములు మాల ధారణ స్వీకరించారు. మాలాధారణ స్వీకరించిన వారిలో గురు స్వాములు బట్టు రవి, నారాయణ, రామ్ రెడ్డి, సుధాకర్, గంగారెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ సంతోష్ లతోపాటు పలువురు స్వాములు మాలధారణ స్వీకరించారు.

## తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ కు సన్మానం



ఏలేశ్వరం,నవంబర్ 24,జనం రిపోర్టర్, : ఇటీవల రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఏలేశ్వరం వార్డ్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి ని ఆదివారం పట్టణ మార్కెట్ జట్టు యూనియన్ కార్మికులు సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మూది నారాయణస్వామి మాట్లాడుతూ తూర్పు కాపులకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ డీ గా గుర్తించినా ఓ బి సి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో వేలాది మంది నిరుద్యోగ యువకులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో ఓబీసీ సర్టిఫికెట్లు నిలుపుదల చేయడం వలన కేంద్ర ప్రభుత్వ సంస్థలైన పోస్టల్ రైల్వే ఎయిర్ ఫోర్స్ వంటి సంస్థల్లో తూర్పు కాపులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. శ్రీకాకుళం విశాఖపట్నం విజయనగరం జిల్లాలలో తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికెట్లు ఇస్తుండగా ఉభయగోదావరి జిల్లాల్లో యువ్వక పోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయాన్ని తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పాల్వంచ యశస్విని దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ జట్టు యూనియన్ నాయకులు తాండ్రోతు సత్తిబాబు, గెద్ద రాము, కంచు బోయిన నాగేశ్వరరావు, గొల్లపల్లి బాబురావు, కంది సత్తిబాబు, నోమ్ము రాజు, గెద్ద వెంకన్న ఉన్నారు.

## సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది::రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు..!"

### డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (జనం రిపోర్టర్ ) : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రిలి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరు కుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైనదని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధీ కరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాల్లలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని, డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పాల్గొన్నారు.

## చలి పంజా. .రాష్ట్రంలో క్రమంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, :** రాష్ట్రంలో చలి పంజా విసురుతోంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ప్రజలు వణుకుతున్నారు. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో 12.2 లోపు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.దీంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తాండూరులో కాగ్నా నది, చెరువులు వాగులు ఉన్న ప్రాంతాల్లోని వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోతున్నాయి.చలి తీవ్రత పెరగడం, వ్యాధులు సైతం విజృంభిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో ఉదయం లేవాలంటేనే జంకుతున్నారు.ఇక హైదరాబాద్‌లోనూ చలి తీవ్రత పెరిగింది.దీంతో తెల్లవారుజామున పొగమంచు కమ్ముకుంటోంది.వికారాబాద్ జిల్లాలో వరుసగా రెండు రోజులు 12.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## మహారాష్ట్రలో మోడీ చేసిన మ్యాజిక్ అదేనా.. హర్యానా ఫార్ములా వర్కౌట్ అయిందా..




న్యూఢిల్లీ: చరిత్ర గుర్తుంచుకునేలా మహారాష్ట్రలో బిజేపీ గ్రాండ్ విక్టరీని కొట్టింది.. మోదీ మ్యాజిక్ తో మ్యాజిక్ ఫిగర్ కూడా చిన్నబోయింది.. అనువనాలన్నీ పటాపంచల్ చేస్తూ.. బిజేపీ పెట్టుకున్న అంచనాలు నిజమయ్యేలా ప్రజలు తీర్పునిచ్చారు.. మహావికాస్ అఘాడియా ఎన్ని హామీలిచ్చినా.. మోదీపైనే మాకు విశ్వాసం అన్నట్లుగా మరాఠ ఓటర్లు వన్ సైడ్ గా తీర్పునిచ్చారు.. బీజేపీ ఈ స్థాయి విజయానికి కారణం ఏంటి? సీక్రెట్ ఆఫ్ విక్టరీ ఏంటి..? హర్యానా ఫార్ములా ఎంటి.. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి చేతిలో దెబ్బతిన్న కమలం పార్టీ అసెంబ్లీ ఎన్నికలు నాటికి బౌన్స్ బ్యాక్ అయ్యింది. మహారాష్ట్రలో తమకు తిరుగులేదని బిజేపీ నిరూపించింది.. ఉద్ధవ్ ఠాక్రే సర్కార్ ను కూల్చి బీజేపీ పగ్గాలు చెపట్టిందనే విమర్శలను ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు.. సంక్షేమం, అభివృద్ధి జరిగితే చాలనుకున్నారు.. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా బిజేపీకి భారీ విజయాన్ని అందించారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజేపీ పార్టీలే అధికారంలో ఉండాలనుకున్న ఆ కోరిక నెరవేరుతోంది.. 30 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఒకే కూటమి 210 స్థానాలకుపైగా జనం పట్టం కట్టారు. ఎన్నికలకు ముందే ఏర్పడిన ఓ కూటమిని మహా ఓటర్లు గెలిపించడం 1990 తర్వాత ఇదే. ఈ స్థాయి మెజారిటీ దక్కుతుందని బీజేపీ కూడా ఊహించలేదట. మహావికాస్ అఘాడియా చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూనే.. మోదీ వ్యూహాత్మకంగా పావులు కదిపారు.. హర్యానా ఫార్ములానే మహారాష్ట్రలో కూడా పక్కాగా అమలు చేశారు.. హర్యానాలో నాన్ జాట్లను ఏకం చేసినట్లు మహారాష్ట్రలో ఓబీసీల సమీకరణలో ఎన్డీయే విజయం సాధించింది.. మరాఠా ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రహించిన బిజేపీ.. స్టాటజీతో ముందుకెళ్లింది.. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మాద్వా ఫార్మాలను అప్లయ్ చేసింది. మరాఠాలకు ఓబీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తే తమ వాటా తగ్గుతుందనే భయంలో ఉన్న మాలి, దంగర్, వంజరి వర్గాలను దగ్గరకు తీసుకుంది.. వాటిని ఓట్లుగా మలుచుకుని గ్రాండ్ విక్టరీని స్వంతం చేసుకుంది.. కేవలం మరాఠ ఓటర్ల మీదే ఆధారపడితే కష్టమని భావించిన బిజేపీ.. అటువైపు నుంచి నరుక్కొచ్చింది.. దీంతో మరాఠా ఓట్లను నమ్ముకున్న మహావికాస్ అఘాడియా మరోసారి బోల్తా పడింది..

## నేడు అఖిల పక్ష సమావేశం జమిలీ ఎన్నికలపై కీలక నిర్ణయం ?



న్యూఢిల్లీ: నేడు అఖిల పక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంట్ భవనానికి అనుబంధంగా ఉన్న బ్లాక్ భవనంలోని (పార్లమెంట్ అనెక్స్) "మెయున్ కమిటీ రూమ్"లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు ఆధ్వర్యంలో జరిగే "అఖిలపక్ష సమావేశానికి" ఉభయ సభల్లోని వివిధ పక్షాల నాయకులు హాజరుకానున్నారు. శీతాకాల సమావేశాల నేపథ్యంలో వివిధ పక్షాల నాయకుల అభిప్రాయాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు తెలుసుకోనున్నారు. అటు రేపటి నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగనున్నాయి. దీంతో "ఒక దేశం-ఒకే ఎన్నిక", "వక్ఫ్" బిల్లులకు చట్టరూపం ఇవ్వాలనే సంకల్పంతో మోడి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. పాత పార్లమెంటు భవనం లోని సెంట్రల్ హాల్‌లో వచ్చే మంగళవారం "75వ భారత రాజ్యాంగ దినోత్సవం" నిర్వహించనున్నారు. ప్రస్తుతం, "పార్లమెంటరీ సంయుక్త కమిటీ" "వక్ఫ్ సవరణ బిల్లు-2024" పరిశీలనలో ఉంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలలో దీనిపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com